
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 217 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, ఫిబ్రవరి,21, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 217 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, February,21, 2026 | PAGES : 8 RS : 4 /- |




### నాంపల్లి సీబీఐ కోర్టుకు వరుస

## బాంబు బెదిరింపులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఇటీవల హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టుకు వరుస బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. బాంబు స్క్వాడ్ తనిఖీలు చేసి..అదంతా ఫేక్ అని తేల్చేవారు. తాజాగా మళ్లీ నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ కోతం కూడా ఇదే తరహా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే.తమిళనాడుకు చెందిన పోలీసులని, తమకు ఉన్న వేధింపుల కారణంగానే ఏం చేయాలో తెలియక కోర్టులను టార్గెట్ చేసుకుని ఇర్టుకు చేరుకుని సిబ్బందిని ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. రెండ్రోజుల క్రిలా బెదిరిం పులకు పాల్పడినట్లు తెలిసింది.



### మానవ మేధస్సుకు

# సవాల్ విసిరేలా ఏఐ

- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్
- 2026లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20:** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసిన ప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమనిసీఎంస్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

# అమీర్‌పేటలో అగ్నిప్రమాదం...

## 50 మందికి పైగా సేఫ్.. - హైడ్రా కమిషనర్




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫైర్ ఎక్స్టింగ్విషర్ ద్వారా మంటలను క్షణాల్లో నియంత్రించి అందులో చిక్కుకున్న 50 మందికి పైగా ఉన్నవారిని హైడ్రా శుక్రవారం కాపాడింది. అమీర్‌పేటలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లోని నీలగిరి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో విద్యుత్ కేబుళ్లున్న ప్యానల్ బోర్డులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ సమాచారం హైడ్రా కంట్రోల్ రూమ్‌కు సరిగ్గా ఉదయం 11:01 గంటలకు అందిందని అధికారులు తెలిపారు. క్షణాల్లో ఫీల్డ్‌మీద ఉన్నహైడ్రా డీఆర్ఎఫ్ బృందాలకు హైడ్రా కంట్రోల్ రూం సిబ్బంది చేర్చారు. ఆ చేరువలో ఉన్న హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది సరిగ్గా 11:04 నిమిషాలకు అక్కడకుచేరుకుని ఫైర్ ఎక్స్టింగ్విషర్ల ద్వారా మంటలను నియంత్రించినట్లు తెలిపారు. ఒక పక్క మంటలను అదుపులోకి తెస్తూనే హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఇంతలో మరో రెండు బృందాలు అక్కడకు చేరుకున్నాయి. వీరితో పాటు.. ఫైర్, పోలీసు విభాగాలు కూడా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. మెట్ల మార్గం వద్దే కరెంటు కేబుళ్లు తగలపడడం.. పొగలు కమ్మేయడంతో రెండో అంతస్తులో చిక్కుకున్న వారిని హైడ్రా డీఆర్ఎఫ్ వద్ద సిద్ధంగా ఉన్న రోప్ ల్యాడార్ల ద్వారా కిందకు దించారు. ఇలా మంటలనార్పడం.. వెంటనే సహాయక చర్యలు ప్రారంభమవ్వడంతో ఎవరికీ ఎలాంటి ప్రాణహాని కలగలేదు. మంటలనార్పడం ఏమాత్రం ఆలస్యం అయినా.. పెను ప్రమాదం సంభవించేది. అమీర్‌పేట అంటేనే ఐటీ రంగంతో పాటు.. పలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు శిక్షణ ఇచ్చే అడ్డా.. ఇక్కడ ఉన్న మైత్రేయివనం, ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో వందలాది శిక్షణ కేంద్రాలున్నాయి. ప్రతి అంతస్తులో పదుల సంఖ్యలో కోచింగ్ సెంటర్లున్నాయి. ఇక్కడ మంటలంటుకుంటే ఆ ప్రమాదాన్ని ఊహించలేం.. వేలాది మంది ఇక్కడ శిక్షణ పొందుతుంటారు. అమీర్‌పేటలో అగ్ని ప్రమాదం అని తెలియడంతోనే నగరమంతా



అప్రమత్తమైంది. హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది క్షణాల్లో స్పందించిన తీరుతో పాటు.. మంటలను ఆపడం, పై అంతుస్తుల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రోప్ ల్యాడార్ల సాయంతో కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. అక్కడ అగ్ని ప్రమాదానికి కార ణాలను క్షేత్ర స్థాయిలో చూశారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. హైడ్రా ఏడీఎఫ్‌వో మోహనరావు.. ఘటనకు గల కారణాలను, సహాయక చర్యలను అధికారులకు వివరించారు.

### అల్లు అర్జున్ 'సంధ్యా థియేటర్ కేసులో'

# కీలక పరిణామం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేట ర్ వద్ద భారీ తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా,మరొకరు నేటికీ ప్రాణాలతో పోరాటం చేస్తున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే ఛార్జ్‌షీట్ ఫైల్ అయ్యింది. అల్లుఅర్జున్ సహా 23 మందిపై అభియోగాలు నమోదు చేస్తూ ఛార్జ్‌షీట్ వేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఛార్జ్‌షీట్‌ను నాంపల్లి కోర్టు తిప్పి పంపించింది. ఇలా తిప్పి పంపడం ఇది రెండోసారి కావడం గమనార్హం. దాఖలుచేసిన ఛార్జ్‌షీట్‌లో లోపాలు ఉన్నట్లు కోర్టు గుర్తించింది. హార్డ్ డిస్క్‌లు, సీడీలు,పెన్ డ్రైవ్‌లు జతపరచకపో వడంతో తాజాగా మరోసారి ఛార్జ్‌షీట్‌ను రిటర్న్ చేసింది.2024 డిసెంబర్ 4న పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది.



### ఇండియా విషయంలో తారిఖ్ రహమాన్

## కీలక నిర్ణయం.. వీసా సేవల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తారిఖ్ రహమాన్ ఇండియాకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నాడు. బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు భారతీయులకు జారీ చేసే వీసా సేవల్ని పునరుద్ధరించాడు. ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయంలో ఈ సేవలు శుక్రవారం నుంచి అందుబా టులోకి వచ్చాయి. రెండు దేశాల మధ్య వీసాల జారీ రెండు నెలలక్రితం నిలిచిపోయింది. మూడు నెలల క్రితం బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరిగాయి. అలాగే ఇండియాలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లా డిమాండ్ చేసింది.





### సర్‌పై సీఈసీ, బెంగాల్ ప్రభుత్వం

## మధ్య వివాదం..

### కీలక ఆదేశాలిచ్చిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** కేంద్ర ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్‌లో 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'సర్' నిలిపివేయాలని, దీనిద్వారా తమ రాష్ట్రంలోని ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం విమర్శించింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తీరుపై సీఎం మమత మండిపడ్డారు. దీంతో సీఈసీ, మమతా బెనర్జీ ప్రభుత్వానికి మధ్య వివాదం మొదలైంది. అదిప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. 'సర్'ను పర్యవేక్షించేం దుకు జిల్లా జడ్జి లేదా జిల్లా మాజీ జడ్జి స్థాయి అధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టుకు సూచించింది.

# రెండ్రోజుల్లో నిర్ణయం



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన విషయం తెలిసిందే. తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో పార్టీ ఇద్దరు అభ్యర్థులు.. రాష్ట్రం నుంచి రాజ్యసభకు వెళ్లనున్నారు. తాజాగా అభ్యర్థుల ఎంపికపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యసభ


### రాజ్యసభ సభ్యుల ఎంపికపై మహేశ్ గౌడ్

సభ్యుల ఎంపికపై రెండ్రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్చి 1వ తేదీన తెలంగాణకు రాహుల్ గాంధీ రాబోతున్నారని అన్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలంతో కాంగ్రెస్ రెండు స్థానాలు దక్కించుకోవటం సులభంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో.. రెండు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపైనా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆస్తి అని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రులపై కావాలనే బీజేపీ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని అడిగినా కిషన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు స్వతంత్రంగా పనిచేస్తారు.. బండి సంజయ్ చెప్పినట్లు కాదని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ మంత్రులు అవినీతి చేస్తున్నారని బండి సంజయ్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు చూసైనా బండి సంజయ్ బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

### ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు..

## పరుగులు తీసిన కస్టమర్స్..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ లోని ప్రముఖ రెస్టారెంట్ 'చట్నీస్' లో శుక్రవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఎల్బీనగర్‌లోని ఆర్ఆర్ జిల్లా కోర్టు సమీపంలో ఉన్న ఈ రెస్టారెంట్‌లో జరిగిన ప్రమాదంతో కస్టమర్లు, సిబ్బంది ప్రాణభయంతో పరుగులు తీశారు. కిచెన్‌లోని ఇడ్లీ స్టీమర్ ఒక్కసారిగా పేలిపోవడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో రెస్టారెంట్ కిచెన్‌లో వంట పనులు జరుగుతుండగా, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో ఇడ్లీ స్టీమర్ పేలిపోయింది. ఈ పేలుడు ధాటికి కిచెన్‌లోని పరికరాలు చిందరవందరగా పడిపోయాయి. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో హోటల్‌లో ఉన్న కస్టమర్లు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. స్థానికులు సైతం బాంబు పేలుడు సంభవించిందేమోనని భీతిల్లారు. ఈ ప్రమాద సమయంలో కిచెన్‌లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా తెలుస్తోంది. గాయపడిన వారిని హుటాహుటిన ఎన్టీఆర్ నగర్‌లోని ఆద్య ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందుతోందని, ప్రమాదం నుండి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు.



# వారం రోజుల్లో జిల్లా అక్రిడిటేషన్ కమిటీలను పూర్తి చేయాలి



## - డిపిఆర్ఓలకు ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ఆదేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డిపిఆర్ఓలను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డిపిఆర్ఓలకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు (జిఓ) నెం 252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిఆర్ఓలకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డిపిఆర్ఓలను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమీషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డిపిఆర్ఓలు, సంబంధిత సిబ్బంది హజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయి సిబ్బంది లేవనెత్తిన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డిఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. అర్హత గల జర్నలిస్టులు ఫ్ట్రిజూ://అజూత్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఆఅ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే సెల్ నెం : 9154170881ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాస్, రమణ, మధుసుదన్, జాయింట్ డైరెక్టర్లు వై. వెంకటేశ్వర్లు, హాష్మీ, రాజారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ యామిని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ఇవ్వండి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు మరియు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర మౌలిక సమస్యలను ,ప్రజల ఇబ్బందులను సవివరంగా వివరించగా వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. లక్ష్మీరెడ్డి, రషీద్, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ వైకుంఠ ధామానికి స్థలాన్ని ఇవ్వాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ గ్రామ పరిధిలో ప్రభుత్వం గతంలో కేటాయించిన వైకుంఠ ధామం స్థలాన్ని వెంటనే కేటాయించి, అభివృద్ధి చేయాలని నిజాంపేట్ కు చెందిన ఆకుల సతీష్ శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హిందూ వైకుంఠ దామానికి సర్వేనెంబర్ 186, 346 లలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి సుమారు 3.20 ఎకరాలు హిందువుల స్మశాన వాటిక కొరకు కేటాయించా రని, దానిని తక్షణమే అమల్లోకి తెస్తూ స్మశాన వాటికను అభివృద్ధిపరిచి నిజాంపేట గ్రామ వాసులకు అందచేయాలని ఆయన అదనపు కలెక్టర్ను కోరారు. అలాగే దుండిగల్ గ్రామం సర్వేనెంబర్ 322/2, 223/2, 324/2, 359/2, 360/2, 361/2, 362/2, లలో 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రణీత్ కన్స్ట్రక్షన్స్ వారు ప్రభుత్వ స్థలాన్ని తమ ఆధీనంలో తీసుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా, నేలను చదును చేసి నిర్మాణ పనులు చేస్తున్నారని కాబట్టి తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. దుండిగల్ ప్రభుత్వ స్థలం ఆయా సర్వే నెంబర్లలో సుమారు 48.8 ఎకరాల భూమిని



ప్రనీతి కన్స్ట్రక్షన్స్ నిబంధనలకు విరుద్ధంగా చదును చేయడంతో పాటు తిరిబీ షీట్లతో పెన్సిల్ వేసి ఆక్రమించుకున్నారని దీనిని కాపాడాలని ఆయన కోరారు. ఈ విషయమై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ కల్పించుకొని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో సతీష్ తో పాటు అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులున్నారు.

# డ్రగ్స్ వద్దు..., క్రీడలే ముద్దు

## - కాంగ్రెస్ గ్రేటర్ నేత నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని టీం శివాజీ 390 ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు"అనే గొప్ప సామాజిక సందేశంతో శక్తి సాయి నగర్ డివిజన్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్‌లో చాందిని క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచే ఉత్తమ మార్గమని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చు కోవాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలు యువతలో ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు నో చెప్పి, క్రీడలకు యెస్ చెప్పే సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ తరహా సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, ఉత్సాహంగా పాల్గొన్న యువతకు నెమలి అనిల్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. యువత క్రీడల వైపు మొగ్గ చూపితే సమాజం మత్తు పదార్థాల బెడద నుండి రక్షించబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ వైద్య సేవలు అభినందనీయం

## - మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





**హెచ్‌బికాలనీ, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :పేద ప్రజలకు లయన్స్ క్లబ్ ఐహాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని హెచ్‌బి కాలనీ డివిజన్‌లో గల లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌ను శుక్రవారం ఈటల రాజేందర్ సందర్శించారు. హాస్పిటల్ చైర్మన్ రామ్‌చందర్ ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటి శస్త్రచికిత్సలు, ఉచిత వైద్య శిబిరాలు, పేద, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో నేరుగా మాట్లాడివారి ఆరోగ్య పరిస్థితులు, చికిత్సపై సంతృప్తినివ్యక్తం చేశారు. సమాజానికి సేవా దృక్పథంతో పనిచేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉన్న వైద్య సేవలు అందించడంలో ఇలాంటి సేవా సంస్థల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి, లయన్ సభ్యులు లోహిత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అంజి రెడ్డి, సూర్య ప్రకాశ్, బీజేపీ నాయకులు బ్రహ్మాచారి, మల్లికార్జున్, దేవేందర్, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంధాలయాలను మరింత బలోపేతం చేస్తాం

## - జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :శాఖ గ్రంధాలయాలను మరింత బలోపేతం చేస్తామని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ స్వర సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో 2026--27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఇందులో భాగంగా శాఖా గ్రంథాలయాల బలోపేతం,డిజిటల్ సదుపాయాల విస్తరణ,పాఠకులకు ఆధునిక వసతులకల్పన, పుస్తకాలు, పత్రికల కొనుగోలు తదితర అంశాలపై ప్రతిపాదనలు పరిశీలించి ఆమోదించారు. అదే విధంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలను సమా వేశం ఆమోదించింది. తదుపరి అనుమతుల కోసం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు



పంపించారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా పాఠకులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రతినిధి, వయోజన విద్యాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి, కార్యదర్శి పేరం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామశాస్త్రి కళాశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ)** :కొంపల్లి లేని జయభేరి పార్క్ లో బోధన్ కామశాస్త్రి శ్రీ విజయ సాయి జూనియర్ కళాశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలి. మంచి విద్యను సాధించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. సమాజాభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ ఆర్. కామశాస్త్రి మాట్లాడుతూ జీవితంలో ఆటలు, పాటలు ఎంత ముఖ్యమో విద్య కూడా అంతే ముఖ్యమైనది. ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, అలాగే తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. దొరలు దోచలేరు, దొంగలు ఎత్తుకుపోలేరు, బంధువులు పంచుకోలేరు -- అన్నదమ్ములు కూడా పంచుకోలేని ఆస్తి ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమే అని



ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శర్వాణి జయరాం, ప్రిన్సిపాల్ మల్లికార్జున్ దేవా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జయభేరి గోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకోగా, వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# నేడు నాగారంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నాగారం, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ) :విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ పనుల కారణంగా రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు నాగారం ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. వంశీ కృష్ణ అధికారులు తెలిపారు.అహ్మద్ గూడ ఆర్ జికె 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ ఆర్జీకే అహ్మద్‌గూడ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ సమయంలో ఆర్ జి కె, హరిదాస్ పల్లి, సింధు వనం కాలనీ, గురుకుల పాఠశాల ప్రాంతాలలో సరదాగా నిలిపివేస్తామని తెలిపారు. అదే విధంగా నాగారం 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ బండ్లగూడ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్స్, కెఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజాసాయి గార్డెన్ రోడ్, రామకృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐకామ్




కంపెనీ, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు పూర్తి అయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. వినియోగదారులు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# సంపాదకీయం

## జల రాజకీయాలను తిప్పికొట్టాలి..!

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూభాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది.

# ఇదేమి కూల్చివేత మహాశయ....,

## స్లాబ్ కు రంధ్రాలు పెట్టి చేతులు దులుపు కున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**కాప్రా, ఫిబ్రవరి 20, (తెలంగాణ దిశ) :** కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా-సాకేత్ రోడ్డులో గణపతి ఆలయ సమీపంలో నాలా బఫర్ జోన్‌లో జరుగుతున్న జీ ప్లస్ 4 భవన నిర్మాణంపై వివాదం మరింత ముదురుతుంది. శుక్రవారం కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు స్లాబ్‌లకు రంధ్రాలు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇదేమి కూల్చివేత మహాశయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు నిర్మాణం బఫర్ జోన్ లోకి వస్తుందా రాదా అనే అంశంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాన్ని తూతూ మంత్రంగా కూల్చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు బఫర్ జోన్ పరిమితుల విషయంలో స్పష్టత ఇవ్వకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎంఎంసి పరిధిలోని కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు బఫర్ జోన్‌లో ఉన్న కొంత భాగం ఉందని, సెట్ బ్యాక్ కులు లేనందువల్ల కూల్చివేసామని చెబుతున్నారు. కానీ అసలు నిర్మాణం ఎంత మేరకు బఫర్ జోన్‌లోకి వస్తుంది. బఫర్ జోన్ పరిధి ఎంత మిగిలిన ప్లాట్ స్థలం ఎంత? అనే అంశాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల వాదన ప్రకారం బఫర్ జోన్ కంటే సెట్ బ్యాక్ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకున్నామని పేర్కొంటున్నారు. అయితే గతంలో ఇరిగేషన్ శాఖ ఇచ్చిన వివరణలో ఈ నిర్మాణం నాలా బఫర్‌జోన్‌లోకి వస్తుందని స్పష్టం చేసిన నేపథ్యంలో ఏ శాఖ చెప్పేది నిజం? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ఇప్పటికే భవన యజమాని హైకోర్టును ఆశ్రయించగా, తుది నిర్ణయం కోర్టు ద్వారా వెలువడనుంది. త్వరలో పూర్తి వివరాలు బయటపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక ఇంప్లీడ్ పిటిషనర్‌గా ఉన్న సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం అందడం లేదన్నారు. బఫర్ జోన్‌లో నిర్మాణం ఉందా లేదా? ఉంటేఎంత మేర ఉంది.? మిగిలిన స్థలం ఎంత? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలా బఫర్ జోన్ పరిరక్షణలో అధికారుల స్పష్టమైన వైఖరి అవసరమని, ప్రజలకు పారదర్శక సమాచారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## యూపీలో ఎస్ ఐ ఆర్ టెన్షన్

న్యూఢిల్లీ, : ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత ముసాయిదాను విడుదల చేసింది. ఈ ప్రక్రియలో దాదాపు 3 కోట్ల ఓటర్లను తొలగించారు. గతంలో154.4 మిలియన్ల ఉండగా.. ముసాయిదా జాబితాలో సుమారు 125.5 మిలియన్ల ఓటర్ల పేర్లు ఉన్నాయి, 2.9 కోట్ల పేర్లను తొలగించినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా మొత్తం ఓట్లలో దాదాపు 18.7 శాతం తొలగించగా.. తమిళనాడు (15%), గుజరాత్ (14.5%) కంటే అధికం. ఈ తొలగింపులకు మరణం, శాశ్వత వలస, పలుచోట్ల నమోదు మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు.ముసాయిదా తుది జాబితా కాదని ఈసీ స్పష్టం చేసింది. తమ పేర్లు లేని ఓటర్లు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఫిబ్రవరి 6 వరకు అవకాశం ఉంది. ప్రధాన పట్టణ కేంద్రాలలో అత్యధిక తొలగింపులు.. లక్నో అత్యధికంగా 30.05 శాతం ఓట్లను తొలగించారు. గతంలో 3.99 మిలియన్ల నమోదిత ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 2.79 మిలియన్లు ఉన్నారు,ఓటర్ల జాబితా ప్రత్యే?క సవరణ ద్వారా భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపుపై ప్రతిపక్ష సమాజ్‌వాద్ పార్టీ, కాంగ్రెస్‌లతో పాటు అధికార బీజేపీ కూడా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ.. సాఎఫీ ప్రక్రియ గందరగోళ వాతావరణాన్ని సృష్టించిందని ఆరోపించారు. దాదాపు 2.9 కోట్ల ఓటర్ల తొలగించడంపై ఖచ్చితంగా దర్యాప్తు జరగాలని, 11.3 మిలియన్ల ఫారాలు తిరిగి రాలేదని చెప్పడం ఒక లోతైన కుట్ర, దానిని దర్యాప్తు చేసి చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నాయకులు జాబితాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో పార్టీ మద్దతుదారుల పేర్లు కనిపించకుండా పోయే అవకాశం ఉందని యోగి అన్నారు.

# సమ్ థింగ్ స్పెషల్ గా పవన్




**కాకినాడ,తెలంగాణ దిశ :** పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్. సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్ అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే..సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

ఆ రెండు జిల్లాలు...: రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ,రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి.

# ఉత్తరాంధ్రపై వైసీపీ గురి...





**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఉత్తరాంధ్రపై వైసీపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన, అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖ పార్లమెంట్ సీటుపైఅయితే అంతకు మించి కాన్సన్‌ట్రేషన్ పెట్టింది. వైసీపీ ఆవిర్భా వం నుంచి..అక్కడ పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోవడం ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. రాష్ట్రంలో అన్ని చోట్లా జెండా రెపరెపలా డినా, సాగర నగరం విశాఖలో మాత్రం పాతుకుపోవడం కుదరట్లేదట. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో ట్రయాంగిల్ ఫైట్‌లో విశాఖ ఎంపీ సీటును వైసీపీ గెలిచినా సరే, అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది.ఇటీవల ఎన్నికల్లో కూటమి అబ్యర్థులు విశాఖలో స్టేట్ లెవల్ రికార్డు స్థాయి మెజార్టీలు సాధించగా, వైసీపీ అభ్యర్థులు కనీస పోటీని ఇవ్వలేక చేతులెత్తేశారు. పరిస్థితి ఇలానే కొనసాగితే ఫ్యూచర్‌లో ఇక కోలుకునే పరిస్థితి ఉండదని వైసీపీ పెద్దలు ఆలోచనలో పడ్డారట. అందుకే విశాఖపై వైసీపీ ఫుల్ ఫోకస్ పెట్టిందని టాక్.పార్టీకి సవాల్‌గా మారిన విశాఖ ఎంపీ స్థానంలో ఇంచార్జ్‌గా బలమైన నేతను బరిలోకి దింపాలని వైసీపీ పకడ్బందీగా పావులు కదుపుతోందట. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా..సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పోటీ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన నాయకురాలిగా ఉన్న ఆమెను పార్టీ బరిలో నిలిపితే గౌరవ ప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపో యారు. కనీసం 30 శాతం ఓట్లను కూడా సాధించలేక చితికిలపడ్డారు. గత ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స ఝాన్సీ సొంతూరు విజయనగరం జిల్లాకు మాత్రమే పరిమితమై, విశాఖ వైపు కన్నెత్తి చూడటం మానేశారు. గత కొన్నాళ్లుగా విశాఖకు చెందిన అంశాలపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతున్నా సరే ఆమె ఎక్కడా కనపడట్లేదు. పోనీ విజయనగరం లోనైనా సరే పార్టీ యాక్టివిటీలో ఆమె వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు. అయితే బొత్స ఝాన్సీ ఇప్పుడు విశాఖ ఎంపీ స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి సముఖంగా లేరని తెలుస్తోంది. పార్టీ అధిష్టానం కూడా ఇదే అంశాన్ని గ్రహించిందట. దీంతో విశాఖ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేలా బలమైన నాయకుడి కోసం టార్చ్ ఆన్ చేసి సెర్చ్ చేస్తోందని టాక్.స్టీల్ సిటీ విశాఖలో పార్టీకి ఉక్కు లాంటి నేత కోసం వైసీపీ పెద్దలు వెతుకాలట మొదలుపెట్టారట. ఎంత సెర్చ్ సరే సరైన ఆప్షన్ కనబడట్లేదంటున్నారు. దీంతో సరికొత్త ప్లాన్ దిశగా పార్టీ పెద్దలు అడుగులు వేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో ప్రచారంలో ఉంది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేయించే ప్లాన్ చేశారట. కానీ గుడివాడ అమర్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేయనని..తనకు స్టేట్ పాలిటిక్స్ అంటేనే ఇష్టమంటున్నారట. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి క్యాబినెట్‌లో అడుగు పెట్టాలనేది ఆయన కల అంటున్నారు. దీంతో గతంలో విశాఖ పార్లమెంట్‌కు వైసీపీ నుంచి ఎన్నికైన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎంవీవీ సత్యనారాయణనే ప్రస్తుతానికి బెస్ట్ ఆప్షన్‌గా భావిస్తున్నారట.గత ఎన్నికల్లో విశాఖ ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను తిరిగి రీయాక్టివేట్ చేయడం ద్వారా క్యాడర్‌కు మంచి సంకేతాలు పంపాలన్నది వైసీపీ ప్లాన్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎంవీవీ కూడా ఎక్కడా యాక్టీవ్‌గా కనిపించడం లేదు.వ్యవహారాలను మాత్రమే చక్కబెట్టుకుంటున్నారు.

వైసీపీకి అంటీముట్టనట్లుగా ఉంటూ..పార్టీని గాలికి వదిలేశారు. అయినా ఆయనపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా పార్టీ అధినేత జగన్‌తో జరిగే ప్రతీ సమావేశానికి ఎంవీవీకి ఇప్పటికీ ఆహ్వానం పంపుతూనే ఉన్నారట. ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకు న్నా..వైసీపీ పెద్దలు మాత్రం ఆయన్ను దూరం పెట్టినట్లు కనిపించడం లేదు. దీంతో ఇప్పుడు ఎంవీవీని యాక్టివేట్ చేస్తే విశాఖ ఎంపీ సీటుతో పాటుగా ఈ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోని క్యాడర్‌కు ఊపు వస్తుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారట.

# గ్లూకోజ్‌పై వర్కవుట్ చేద్దాం

రక్తంలోని చక్కెరల స్థాయి ప్రతిరోజూ తగ్గుతూ, పెరుగుతూ ఉంటుంది. ఏవైనా ఆరోగ్య సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, డయాబెటిస్ ఉంటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ అదుపు తప్పుతుంది. ఇది ఇతర ఇబ్బందులకు దారితీస్తుంది. ఇలాంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నవాళ్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మెరుగైన ఫలితాలుంటాయి. ముఖ్యంగా భోజనం తర్వాత రక్తంలోకి గ్లూకోజ్ చేరుతుంది. ఈ గ్లూకోజ్ అధిక స్థాయిలో ఉండకుండా.. తిన్న తర్వాత రెండు నుంచి అయిదు నిమిషాలపాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా ఎన్నిసార్లు తింటే అన్నిసార్లు నడవడం వల్ల అప్పటికే రక్తంలో ఉన్న కొంత గ్లూకోజ్ ఖర్చయిపోతుంది. కాబట్టి రక్తంలో అసాధారణ స్థాయిలో గ్లూకోజ్ చేరదు. ఇది ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లే కాదు ఆరోగ్యవంతులు కూడా పాటించాల్సిన నియమం. ఇక డయాబెటిస్, బ్లడ్‌షుగర్ అధికంగా ఉండేవాళ్లు వ్యాయామాలు కచ్చితంగా చేయాల్సిందే. వ్యాయమానికి, రక్తంలో చక్కెర స్థాయి, ఇన్సులిన్స్ నిరోధకతకు ఉన్న సంబంధాన్ని తెలుసుకునేందుకు అధ్యయనం చేసిన పరిశోధకులు ఒక ఆసక్తికరమైన మార్పుని గుర్తించారు. ఉదయం వ్యాయామం చేసినవాళ్లలో కంటే మధ్యాహ్నం,



సాయంత్రం వ్యాయామం చేసినవాళ్లలో ఇన్సులిన్ రెసిస్టెంట్ సమస్య తగ్గినట్టుగా గుర్తించారు. ఉదయం చేసిన వ్యాయామం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. కానీ మధ్యాహ్నం, సాయంత్రం చేసేవి మరింత ప్రభావం చూపుతాయి. ఇలా రక్తంలో చక్కెర నియంత్రణ కోసం సాధారణ వ్యాయామాలు ఎంచుకున్నవాళ్లు వారంలో 150 నుంచి 300 నిమిషాలు వ్యాయామం చేయాలని, కష్టతరమైన వర్కవుట్స్ చేసేవాళ్లు వారంలో 75 నుంచి 150 నిమిషాలు వ్యాయామం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగైన స్థితిలో ఉంచుకోవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

# నోటి అల్సర్లకు ఇంట్లోనే చెక్!



ప్రస్తుతం చాలామంది మహిళల్లో నోటి అల్సర్లు కనిపిస్తున్నాయి. ఒత్తిడి, నిద్రలేమి, విటమిన్ లోపంతోపాటు నెలసరి సందర్భంగా హార్మోన్లలో మార్పుల వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తున్నది. కారణాలు ఏవైనా.. నోటి అల్సర్లతో తీవ్రమైన నొప్పితోపాటు నీరు తాగడానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయితే, ఈ సమస్యకు అల్లోపతి మందులకు బదులుగా.. వంటింటి చిట్కాలతోనే పరిష్కారం చూపొచ్చని నిపుణులు చెబుతున్నారు.
నోటి అల్సర్లను తగ్గించడంలో తేనె సమర్థంగా పనిచేస్తుంది. ఇందులో యాంటి మైక్రోబియల్ గుణాలు అధికం.
అల్సర్లను కలిగించే బ్యాక్టీరియాను ఇట్టే నిర్మూలిస్తుంది. కాబట్టి, సమస్య ఎక్కువగా ఉన్నచోట కొద్దిగా తేనె రాస్తే .. మంచి ఫలితం కనిపిస్తుంది. తేనెకు చిటికెడు పసుపు కలిపితే.. త్వరిత ఉపశమనం కలుగుతుంది. అల్సర్లను తగ్గించే శక్తి లవంగాలకు ఉన్నదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. లవంగాలను నమిలినా, సమస్య ఉన్న చోట లవంగాల నూనెను అప్లయి చేసినా.. అల్సర్లు తగ్గుతాయని అంటున్నారు. తులసి ఆకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఆక్సిడెంట్‌తోపాటు ఇమ్యునో మాడ్యులేటరీ లక్షణాలు పుష్కలంగా లభిస్తాయి. అలర్జీలతోపాటు వివిధ నోటి రుగ్మతలను తగ్గించడంలోనూ తులసి ఆకులు ముందుంటాయి. రోజుకు నాలుగైదుసార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల.. నోటి అల్సర్లకు చెక్ పెట్టొచ్చు.
నోటి పుండ్లు ఉన్న ప్రాంతంలో కొద్దిగా కొబ్బరినూనె రాస్తే.. మంచి ఉపశమనం కలుగుతుంది. ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా అల్సర్లు తగ్గుముఖం పడుతాయి. నోటి అల్సర్లు ఎక్కువగా బాధిస్తే.. పచ్చి కొబ్బరినీళ్లను తరచుగా తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గి.. అల్సర్లు కూడా దూరమవుతాయి.

# తల్లిపాలే శ్రీరామరక్ష




చాలామంది బాలింతలు శిశువుకు తల్లిపాలను కాకుండా సీసాపాలు పడుతుంటారు. కనీసం బిడ్డకు పట్టే పాలప్యాకెట్‌పై గడువు తేదీనైనా చూడకుండా గుడ్డిగా కొనేస్తున్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా ప్రముఖ ఫుడ్ సంస్థ అయిన 'నెస్లే' తమ బేబీ ఫార్ములా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఈ ఉత్పత్తుల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరియల్ టాక్సిన్ ఉందన్న అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వార్తలపై నెస్లే ఇండియా స్పందిస్తూ.. భారత్‌లో విక్రయించే తమ ఉత్పత్తులన్నీ స్థానికంగా తయారైనవేనని, విదేశాల్లో రీకాల్ చేసిన బ్యాచ్‌లతో ఇక్కడి ఉత్పత్తులకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇక్కడి ఉత్పత్తులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని భరోసా ఇచ్చింది. ఏది ఏమైనా సీసా పాలు బిడ్డ ప్రాణానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తుండటం గమనార్హం. శిశువు ఆరోగ్యాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే ప్యాకెట్ పాలపై పలువురు వైద్యులు స్పందిస్తూ.. 'ప్యాకెట్ పాలలో చేరిన 'సెరూలైడ్' అనే టాక్సిన్ ఎంత వేడి చేసి మరిగించినా నాశనం కాదు. ఇది నేరుగా శిశువుల కణాల్లోని శక్తి కేంద్రాలైన మైటోకాండ్రియాను దెబ్బతీస్తుంది. దీంతో పాలు తాగిన 30 నిమిషాలకు వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలతో చిన్నారులు ఇబ్బందిపడతారు. ఎరువులు, పారిశ్రామిక వ్యర్థాల వల్ల నేల, నీరు కలుషితమై.. పశువుల ద్వారా పాలల్లోకి ఆర్సెనిక్, కాడ్మియం, సీసం వంటి భారలోహాలు చేరుతున్నాయి. ప్యాకేజింగ్ సమయంలో కలిసే 'ఫరెవర్ కెమికల్స్' కూడా శిశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫార్ములా పాలు వాడేవారు గడువు తేదీతోపాటు ప్యాకేజింగ్ నాణ్యతనూ తనిఖీ చేయాలి. కలిపిన పాలను ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే వాడాలి. బిడ్డలో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి' అని సూచిస్తున్నారు. శిశువు మెదడు 85-90 మొదటి రెండేళ్లలోనే అభివృద్ధి చెందుతుంది. ఈ కీలక సమయంలో కలుషితమైన కృత్రిమ పాలను ఇవ్వడం కంటే, అత్యంత సురక్షితమైన తల్లిపాలను ఇవ్వడం ఎంతో అవసరం. ప్రకృతి సిద్ధమైన తల్లిపాలు బిడ్డను రసాయనాలు, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. శిశువు ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాటునందిస్తాయి.

# రాజధాని రచ్చ

అమరావతి, : అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్ళీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ "యూ-టర్న్" రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది.
ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది. నిత్యం మాట తప్పను..
మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

# ఊబకాయానికి సూది పొడుద్దాం



ఊబకాయం, షుగర్ వ్యాధులు.. ఇవి ప్రపంచాన్ని పీడిస్తున్న స్లోపాయిజన్ లాంటి జబ్బులు. ఇవి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఊబకాయం అనేది పలు రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నది. అతి బరువుతో రోగి సులభంగా కదలలేడు. తన పని తాను చేసుకోలేక అవస్థపడుతుంటాడు. చిన్నపనికి కూడా ఆయాసపడటం, నీరసించిపోవడం.. ఇలా, బతుకంతా భారంగా సాగుతుంటుంది. ఊబకాయం అక్కడితో వదిలిపెట్టదు. గుండెను ప్రమాదంలోకి నెడుతుంది, రక్తపోటును పెంచుతుంది. మరెన్నో వ్యాధులకు కారణమవుతుంది. రోగి బరువు తగ్గించగలిగితే అటు ఊబకాయాన్ని, ఇటు డయాబెటిస్ వ్యాధినీ నియంత్రించవచ్చు. అందుకోసం జీవన శైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు వైద్యుల పర్యవేక్షణలో కొన్ని రకాల సూదిమందులు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. అసలు ఊబకాయం రావడానికి గల ప్రధాన కారణాలేంటి? దానిని నివారించేందుకు అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతులు, ఇంజెక్షన్లు ఏంటి? వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, దుష్ప్రభావాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.
ఊబకాయ సమస్యకు మారుతున్న జీవన విధానమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజల్లో శారీరక శ్రమ తగ్గింది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం, బటన్‌లు నొక్కుతూ, స్క్రీన్‌లను టచ్ చేస్తూ పనులు చేయడం, నడక పూర్తిగా తగ్గడం ఇలా మనుషులకు శారీరక శ్రమ లేకుండా పోయింది. దీనికి ఆహారపు అలవాట్లు సైతం తోడయ్యాయి. ఫాస్ట్‌ఫుడ్‌లు, బర్గర్లు, వేపుళ్లు, బేకరీ ఫుడ్, మాంసాహారం ఇవన్నీ ఊబకాయానికి దారితీస్తున్నాయి. సాంప్రదాయక వంటకాలు తగ్గిపోయాయి. జంక్‌ఫుడ్ తీసుకోవడం విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా పట్టణాల్లో ఊబకాయ సమస్య నానాటికీ పెరిగిపోతున్నది. అంతేకాకుండా, ఆహార నియమాలు పాటించకపోవడం అంటే సమయానికి ఆహారం తీసుకోకపోవడం కూడా ఊబకాయానికి మరో కారణమని చెప్పవచ్చు.
ఊబకాయంతో వచ్చే ముప్పులు: మధుమేహం, గుండెపోటు, అధిక రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, ఉబ్బసం (ఆయాసం), తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
ఊబకాయం నుంచి విముక్తి పొందాలంటే ముఖ్యంగా జీవన విధానాన్ని మార్చుకోవాలి. ప్రతిరోజూ తప్పనిసరిగా కనీసం అరగంట పాటు వ్యాయామం, వీలైనంతగా నడవడం, యోగాసనాలు చేయడం, మాంసాహారాన్ని తగ్గించడం, కొవ్వు పదార్థాలు, తీపి పదార్థాలకు దూరంగా ఉండటం లాంటివి పాటించాలి. ఎక్కువగా పండ్లు, పండ్ల రసాలు, ఆకు కూరలు, శాకాహారం తీసుకోవడం ఉత్తమం. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర కార్యాలయాల్లో కంప్యూటర్లపై పనిచేసే ఉద్యోగులు గంటకు కనీసం ఒక్కసారైనా లేచి.. పది అడుగులు వేసి, మళ్లీ పని చేసుకోవాలి. ఊబకాయంతో పాటు షుగర్ వ్యాధితో బాధపడే రోగులు ఈ నియమాలు పాటిస్తూనే అందుబాటులో ఉన్న చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.
ఇంజెక్షన్ వైద్యం: ఇటీవలి కాలంలో బరువు తగ్గడానికి, షుగర్ నియంత్రణకు కొత్త తరహా ఇంజెక్షన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం వీటిపై ప్రజల్లో ఆసక్తి బాగా పెరుగుతున్నది. ముఖ్యంగా జీఎల్‌పీ-1 ఎనలాగ్, ఇతర మందులకు డిమాండ్ పెరుగుతున్నది. కానీ, వీటిని వైద్యుల సూచన మేరకు, వారి పర్యవేక్షణలో మాత్రమే వాడాల్సి ఉంటుంది. లేకపోతే లేనిపోని దుష్ప్రభావాలకు గురయ్యే ప్రమాదం ఉంది.
ఎలా పనిచేస్తాయంటే..: జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగొనిస్ట్స్ అనే ఔషధ వర్గానికి చెందిన ఈ మందులను మొదటగా డయాబెట్స్ మెల్లిటస్ చికిత్స కోసం అభివృద్ధి చేశారు. ఆ తరువాత ఈ ఔషధాలు బరువు తగ్గించడంలో కూడా ఉపయోగకరమని శాస్త్రీయ అధ్యయనాలు నిరూపించాయి. ఈ మందుల వల్ల ఫుడ్ ఇన్‌టేక్ తగ్గుతుంది. అంటే ఆహారం తీసుకునే మోతాదు తగ్గుతుంది. దీంతో ఆటోమెటిక్‌గా బరువు తగ్గడమే కాకుండా షుగర్ వ్యాధి కూడా నియంత్రణలోకి వస్తుంది. ఈ ఇంజెక్షన్లు ఎలా పనిచేస్తాయంటే..
ఆకలిని తగ్గిస్తాయి: తకువ ఆహారంతోనే తృప్తి కలిగేలా చేస్తాయి. ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గిస్తాయి. రక్తంలో చకెర స్థాయిని నియంత్రిస్తాయి దీంతో రోజువారీ క్యాలరీ ఇన్‌టేక్ తగ్గి, బరువు క్రమంగా తగ్గుతుంది. ఎవరికి అవసరం?
ఊబకాయం, అధిక బరువు, షుగర్ వ్యాధి ఉన్నవారికి, జీవన శైలి, ఆహారపు అలవాట్లు మార్చుకున్నా ఫలితం లేని వారికి జీఎల్‌పీ-1 ఎనలాగ్ మందులు బాగా పనిచేస్తాయి. అయితే డాక్టర్ల సూచన మేరకు వీటిని వాడాలి. అందరికీ ఈ మందుల అవసరం ఉండదు.
అపోహలు-వాస్తవాలు: ఈ ఇంజెక్షన్ల వల్ల ప్యాంక్రియాటైటిస్ సమస్య వస్తుందని కొందరిలో ఒక అపోహ ఉంది. కానీ, అది వాస్తవం కాదు. ఇప్పటివరకు జరిగిన శాస్త్రీయ అధ్యయనాల్లో ఈ మందులు వాడిన వారిలో ప్యాంక్రియాటైటిస్ ప్రమాదం పెరిగిందని నిర్ధారణ కాలేదు. అయితే ఇదివరకే ప్యాంక్రియాటైటిస్ నేపథ్యం ఉన్నవారు మాత్రం జాగ్రత్తగా ఉండాలి. అంతేకాకుండా ఈ మందుల వల్ల కళ్ల సమస్యలు, ముఖ్యంగా డయాబెటిక్ రెటినోపతి సమస్యలు పెరుగుతాయనేది మరో అనుమానం. కానీ, అది వాస్తవం కాదు. ఈ మందులు నేరుగా కళ్లను దెబ్బతీయవు. అయితే దీర్ఘకాలంగా అధిక స్థాయిలో షుగర్ ఉన్నవారిలో, చక్కెర స్థాయిలు ఒకసారిగా తగ్గినప్పుడు రెటినోపతిలో మార్పులు కనిపించవచ్చు. అది కూడా తాతాలికమే. అందుకని చెక్కర స్థాయులు నియంత్రణలో ఉండేలా చూసుకుంటూ, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేసుకోవడం అవసరం.
ఈ మందులు సురక్షితమేనా?: బరువును తగ్గించే ఇంజెక్షన్లు ఎంతవరకు సుక్షితమనేది చాలామందిలో ఉన్న ప్రశ్న. అయితే, ఏదైన ఔషధాన్ని వైద్యుడి పర్యవేక్షణలో సరైన మోతాదులో వాడితేనే అది సురక్షితం. అలా కాకుండా సొంత నిర్ణయాలతో ఔషధాలు తీసుకుంటే.. అవి ప్రాణాపాయస్థితికి తీసుకెళ్లే ప్రమాదం ఉంటుంది.
దుష్ప్రభావాలు: కొంతమందిలో వికారం. వాంతులు. ఆమ్లత్వం. మలబద్ధకం వంటి సమస్యలు మొదట్లో కనిపించవచ్చు. చాలా సందర్భాల్లో ఇవి తాతాలికమే అని చెప్పవచ్చు.
హెచ్చరిక: బరువు తగ్గించేందుకు వాడే ఈ ఇంజెక్షన్లు కాస్మోటిక్ చికిత్స కాదు. వైద్యుల సలహా లేకుండా ఫార్మసీ నుంచి నేరుగా తీసుకోవడం లేదా ఇతరుల సూచనలతో వాడటం ఆరోగ్యానికి హానికరం. అంతేకాకుండా ఈ ఇంజెక్షన్లు తీసుకున్నంత మాత్రాన బరువు తగ్గడం అనేది సాధ్యం కాదు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఈ మందులు వాడినప్పుడే సత్ఫలితాలు కలుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా 2.1 బిలియన్ మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. మన దేశంలో వీరి సంఖ్య 30 మిలియన్లకు పైమాటే అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అంతేకాదు, ఊబకాయులు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉంది. ఇక మన హైదరాబాద్ నగర జనాభాలో దాదాపు 20 శాతం మంది అధిక బరువుతో సతమతం అవుతున్నారని పలు వైద్య, ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి.



# ఎయిర్‌లైన్ కంపెనీల నష్టాలు రూ. 5,290 కోట్లు



గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన సంస్థలు మొత్తం రూ. 5,289.73 కోట్ల నష్టాలను
నమోదు చేశాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో ఎయిర్‌ఇండియా గ్రూప్ మాత్రమే రూ.9,808.12 కోట్ల నష్టాలను చూసిందని అధికారిక గణాంకాలు వెల్లడించాయి.
దేశంలోని మొత్తం 11 ఆపరేటర్లలో, ఇండిగో, బ్లూ డార్ట్, స్టార్ ఎయిర్, ఇండియావన్ ఎయిర్ సంస్థలు మాత్రమే లాభాలను చూశాయి. పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ సోమవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో దీనికి సంబంధించిన డేటాను అందించారు. దీని ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వరుసగా రూ.3,975.75 కోట్లు, రూ. 5,832.37 కోట్ల నష్టాన్ని నమోదు చేయగా, అకాసా ఎయిర్ రూ. 1,986.25 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలయన్స్ ఎయిర్ రూ.691.12 కోట్లు నష్టపోగా, స్పైస్‌జెట్ నష్టం రూ. 55.67 కోట్లుగా ఉంది. ఇతర ఎయిర్‌లైన్స్‌లో ఫ్లై91 (రూ. 67.65 కోట్లు), క్విక్‌జెట్ కార్గో (రూ. 1.34 కోట్లు) నష్టపోయాయి. అయితే, ఇండిగో రూ. 7,253.30 కోట్ల లాభాన్ని ఆర్జించగా, ఇతర సంస్థలు స్టార్ ఎయిర్ (రూ. 68.75 కోట్లు), బ్లూ డార్ట్ (రూ. 0.71 కోట్లు), ఇండియావన్ ఎయిర్ (రూ. 0.33 కోట్లు) లాభాలు చూశాయి.

# ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆఫర్లు



ప్రేమికుల రోజు సమీపిస్తున్న వేళ, తమకు ఇష్టమైన వారికి ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఖరీదైన బహుమతులు ఇవ్వాలనే నియమమేమీ లేకపోయినా, కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మాత్రం ఇది సరైన సమయం. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్‌లో ఎంతో క్రేజ్ ఉన్న ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి.
ఈ ఆఫర్లను సరిగ్గా వినియోగించుకుంటే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.ప్రస్తుతం అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ 256ఉః మోడల్ ధర సుమారు రూ. 1,49,900గా ఉంది. ఇది ప్రీమియం ఫోన్‌కు ఉండే సాధారణ ధరే అయినప్పటికీ, కొన్ని ఆఫర్లతో దీనిని తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు.ప్రైమ్ మెంబర్లు అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేస్తే, సుమారు రూ. 7,495 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.
అయితే ఇది తక్షణ తగ్గింపు కాదు. ఈ మొత్తం అమెజాన్ పే బ్యాలెన్స్‌లో జమ అవుతుంది. ఈ ప్రయోజనం కార్డు వినియోగదారులను బట్టి మారుతుంది, చెక్‌అవుట్ సమయంలో తుది మొత్తం తెలుస్తుంది. దీంతో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు పొందవచ్చు. ఉదాహరణకు, మంచి కండిషన్‌లో ఉన్న ఐఫోన్ 15 మోడల్‌కు సుమారు రూ. 32,150 వరకు ఎక్స్ఛేంజ్ విలువ లభించే అవకాశం ఉంది. బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ విలువ, ఇతర చిన్న బోనస్‌లు అన్నీ కలిపితే కొనుగోలుదారులు సుమారు రూ. 39,645 వరకు ప్రయోజనం పొందవచ్చు.
అయితే, పాత ఫోన్ కండిషన్‌ను బట్టి ఎక్స్ఛేంజ్ విలువ మారుతుందని గమనించాలి. డెలివరీ సమయంలో పాత ఫోన్‌ను పరిశీలించిన తర్వాతే తుది ఎక్స్ఛేంజ్ విలువను నిర్ధారిస్తారు. మొత్తం మీద, వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పాలి.

# అరబిందో ఫార్మా లాభం రూ.910 కోట్లు

ఔషధ తయారీ సంస్థ అరబిందో ఫార్మా 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 7.6 శాతం వృద్ధితో రూ.910.29 కోట్లకు చేరింది. 2024-25 మూడో త్రైమాసికంలో నికర లాభం రూ.845.81 కోట్లుగా ఉంది. కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.7,978.52 కోట్ల నుంచి 8.4 శాతం వృద్ధితో రూ.8,646 కోట్లకు చేరింది. ఐరోపా మార్కెట్, యాంటీ రెట్రోవైరల్ విభాగాల్లో విక్రయాలు ఈ వృద్ధికి దోహదం చేశాయి. అమెరికా మార్కెట్‌లో రూ.3,729 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. సమీక్షా త్రైమాసికంలో కొత్తగా 9 ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసింది. ఐరోపా ఆదాయం 27.4 శాతం పెరిగి, రూ.2,703 కోట్లకు చేరింది. ఏపీఐ వ్యాపారం 4.3 శాతం క్షీణించి, రూ.963 కోట్లకు పరిమితమైంది.
విద్యుత్ ఖర్చుల ఆదాలో భాగంగా గరుడ రెన్యూవబుల్స్‌లో రూ.66 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా తన అనుబంధ సంస్థ ఆరో వ్యాక్సిన్స్‌ను మరో అనుబంధ సంస్థ క్యూరేటెక్ బయోలాజిక్స్‌తో విలీనం చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ స్వతంత్ర డైరెక్టర్‌గా పునీతా కుమార్ సిన్హాను నియమిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. 'మా ప్రధాన మార్కెట్లైన అమెరికా, ఐరోపాలలో గిరాకీ నిలకడగా ఉంది. దీంతో ఈ త్రైమాసికంలో స్థిరమైన పనితీరు కనిపించింది.

# మళ్లీ పెరుగుతున్న వెండి, బంగారం ధరలు



బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, అమెరికన్ డాలర్ బలహీనపడటంతో సోమవారం రాత్రి 10.30 గంటలకు బులియన్ మార్కెట్లో వెండి ధరలు 6 శాతానికి పైగా పెరిగి కిలో రూ.2.72 లక్షలకు చేరుకున్నాయి, బంగారం ధర దాదాపు 1 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1.58 లక్షలకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో వెండి ధర కిలో రూ. 15 వేలు పెరిగి రూ.3,00,000కి చేరుకుంది. స్వచ్ఛమైన బంగారం పది గ్రాముల ధర రూ. 1,310 పెరిగి రూ. 1,58,500కి చేరింది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,200 పెరిగి రూ. 1,44,750కి పెరిగింది. అమెరికన్ డాలర్ బలహీనపడటం, తక్కువ ధరకు కొనుగోళ్లు జరగడం వల్ల సోమవారం బంగారం ధరలు పెరిగాయి.
డాలర్ ఇండెక్స్ దాదాపు 0.30 శాతం తగ్గి 97 స్థాయి వద్ద ట్రేడ్ అవుతోంది. దీనివల్ల బులియన్ ధరలను ప్రభావితం చేశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. గ్లోబల్ మార్కెట్లలోనూ ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి ధర 2.81 శాతం పెరిగి ఔన్సు 80.21 డాలర్లకు చేరుకోగా, బంగారం ధర 1 శాతం పెరిగి ఔన్సుకు 5,012.94 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా జనవరిలో వరుసగా 15వ నెల కూడా బంగారం కొనుగోళ్ల పరంపరను కొనసాగించినట్టు డేటా వెలువడటంతో విలువైన లోహాలపై పెట్టుబడిదారుల సెంటిమెంట్ మరింత పెరిగిందని గాంధీ పేర్కొన్నారు.

# 1,00,000 మార్కు చేరనున్న సెన్సెక్స్!



భారతీయ ఈక్విటీ మార్కెట్లు క్రమంగా లాభాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ రీ-రేటింగ్‌కు సిద్ధంగా ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఈ క్రమంలో ఏడాది ఆఖరు నాటికి కీలక బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని అంచనా వేసింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత దేశీయంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఫలితంగా స్టాక్ ధరలు పుంజుకునేందుకు అవసరమైన సానుకూల వాతావరణం మార్కెట్లలో కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం, ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో వడ్డీ రేట్లను తగ్గించడం, బ్యాంకులు రుణాల జారీ సులభతరం చేయడం, వ్యవస్థలోకి మరింత నగదును చేర్చడం, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయింపులు పెంచడం, పన్ను సంస్కరణలు వంటివి ఉన్నాయి. ఈ చర్యలన్నీ కంపెనీలు వేగంగా వృద్ధి చెందడానికి, ఎక్కువ లాభాలను ఆర్జించడానికి సహాయపడతాయి. తద్వారా స్టాక్ ధరలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇతర మార్కెట్లతో పోలిస్తే భారత ఈక్విటీ మార్కెట్లు చౌకగా ఉండటం, ఇటీవల ర్యాలీ చేస్తుండటం, తాజాగా కొత్త గరిష్టాలకు చేరుతుండటం వల్ల భారతీయ స్టాక్‌లు ప్రస్తుతం ఆకర్షణీయంగా ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇవన్నీ మార్కెట్‌కు మద్దతు ఇస్తాయి. మెరుగుపడుతున్న వాణిజ్య సంబంధాలు, చైనాతో ఉద్రిక్తతలను తగ్గించడం కూడా స్టాక్ మార్కెట్లకు సానుకూల సంకేతాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఏడాది ఆఖరు నాటికి కీలక బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని అంచనా వేసింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత దేశీయంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఫలితంగా స్టాక్ ధరలు పుంజుకునేందుకు అవసరమైన సానుకూల వాతావరణం మార్కెట్లలో కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం, ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో వడ్డీ రేట్లను తగ్గించడం, బ్యాంకులు రుణాల జారీ సులభతరం చేయడం, వ్యవస్థలోకి మరింత నగదును చేర్చడం, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయింపులు పెంచడం, పన్ను సంస్కరణలు వంటివి ఉన్నాయి. ఈ చర్యలన్నీ కంపెనీలు వేగంగా వృద్ధి చెందడానికి, ఎక్కువ లాభాలను ఆర్జించడానికి సహాయపడతాయి.

# పీఎఫ్ ఉపసంహారణ కోసం..

## కొత్త ఈపీఎఫ్ఓ యాప్




ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) చందాదారులు, తమ ఈపీఎఫ్‌లో ఉన్న సొమ్మును యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఉపసంహరించుకునే సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. ఇందుకోసం సరికొత్త ఈపీఎఫ్ఓ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈపీఎఫ్‌లో కొంత భాగం మినహా మెజారిటీ వాటాను చందాదారులు తమ బ్యాంకు ఖాతాలోకి యూపీఐ ద్వారా ఉపసంహరించుకునే సౌలభ్యాన్ని తీసుకొచ్చే ప్రాజెక్టుపై కార్మిక శాఖ పనిచేస్తుంది. ఈపీఎఫ్ఓ సరికొత్త మొబైల్ యాప్‌ను తీసుకురానుందని, ఇందులో సభ్యులు యూపీఐ ద్వారా సొమ్మును వెనక్కి తీసుకోవచ్చని, పాస్‌బుక్ బ్యాలెన్స్ వంటి ఇతర సేవలను కూడా పొందొచ్చని వెల్లడించాయి. కొత్త మొబైల్ యాప్‌లో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసేందుకు ఎంత ఈపీఎఫ్ మొత్తం అందుబాటులో ఉంది అనే వివరాలను చందాదారులు తెలుసుకోవచ్చు. చందాదారులు లావాదేవీలను పూర్తి చేయడానికి, వారి బ్యాంక్ ఖాతాలకు నిధులు భద్రంగా వెళ్లడానికి లింక్ చేసిన యూపీఐ పిన్‌ను వినియోగించాలి.
సేవలను మెరుగుపరచడానికి, సాంకేతిక లోపాలను తొలగించడానికి ప్రస్తుతం 100 డమ్మీ ఖాతాలతో ఈపీఎఫ్ఓ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ యాప్‌ను తీసుకొచ్చేందుకు కార్మిక శాఖ సన్నద్ధమవుతోంది.

# మరింత చౌకగా కార్ లోన్




ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగా కారు కొనాలనుకునే వారికి భారీ గుడ్‌న్యూస్ ప్రకటించింది. కార్ లోన్ వడ్డీ రేట్లను 30 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. తగ్గించిన రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ నిర్ణయంతో తన ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఇప్పుడు సంవత్సరానికి 7.6 శాతం నుంచి ప్రారంభమవుతుందని బీఓబీ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో బరోడా కార్ లోన్‌లపై ఏడాదికి 8.5 శాతం నుంచి స్థిర వడ్డీ రేటును అమలు చేయనున్నట్టు వివరించింది. 7.6 శాతం నుంచి ప్రారంభమయ్యే కొత్త రేటు కొత్త కారు కొనుగోలు సమయంలోనే అందుబాటులో ఉంటుందని, ఇది కూడా రుణగ్రహీత క్రెడిట్ ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటుందని బ్యాంక్ స్పష్టం చేసింది.
తక్కువ వడ్డీ రేటును అందించడంతో పాటు, బ్యాంక్ కస్టమర్‌లకు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండానే తమ కార్ లోన్‌ను ముందుగానే క్లియర్ చేయడానికి కూడా అవకాశం కల్పిస్తోంది. అయితే ఇది కేవలం ఫ్లోటింగ్ రేట్ లోన్‌లకు మాత్రమే వర్తిస్తుంది. మరింత సులభంగా చెప్పాలంటే, కార్ లోన్ తీసుకున్నవారు గడువు పూర్తవక ముందే లోన్‌ను ముగించవచ్చు. దీనికి బ్యాంక్ ఎలాంటి జరిమానా విధించదు.
ఉదాహరణకు, ఐదేళ్ల కాలానికి కార్ లోన్ తీసుకున్నావారు, రెండేళ్ల తర్వాత, బోనస్ లేదా అదనపు సొమ్ము అందినప్పుడు లోన్ క్లియర్ చేయవచ్చు. దీనిపై బ్యాంక్ ఎలాంటి అదనపు ఛార్జీలు విధించదని పేర్కొంది. ఈ నిర్ణయంతో తన ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఇప్పుడు సంవత్సరానికి 7.6 శాతం నుంచి ప్రారంభమవుతుందని బీఓబీ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో బరోడా కార్ లోన్‌లపై ఏడాదికి 8.5 శాతం నుంచి స్థిర వడ్డీ రేటును అమలు చేయనున్నట్టు వివరించింది. 7.6 శాతం నుంచి ప్రారంభమయ్యే కొత్త రేటు కొత్త కారు కొనుగోలు సమయంలోనే అందుబాటులో ఉంటుందని, ఇది కూడా రుణగ్రహీత క్రెడిట్ ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటుందని బ్యాంక్ స్పష్టం చేసింది.

# బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో నూతన బస్సుల తయారీ



బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో కొత్త ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేయనున్నట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ వెల్లడించింది. వచ్చే త్రైమాసికం నుంచే వీటిని ఉత్పత్తి చేయనున్నట్లు ఎంఇఐఎల్‌కు చెందిన ఒలెక్ట్రా ఓ ప్రకటనలో పేర్కొంది.
భారత ఇవి బస్ రంగంలో తొలిసారిగా ఒలెక్ట్రా అభివృద్ధి చేసిన బ్లేడ్ బ్యాటరీ ప్యాక్‌కు లభించిన సర్టిఫికేషన్ సంస్థకు కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ ఎండి మహేష్ బాబు వెల్లడించారు. ఇది సంస్థ టెక్నాలజీ ఆధారిత వృద్ధి వ్యూహాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. శుభ్రమైన, సమర్థవంతమైన, సుస్థిర మొబిలిటీ పరిష్కారాల ద్వారా దేశంలో విద్యుత్ వాహన రంగంలో వస్తున్న మార్పులకు ఒలెక్ట్రా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3) ఆర్థిక ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ.. బ్లేడ్ బ్యాటరీ సాంకేతిక పరిజ్ఞానంతో నూతన బస్సుల ఉత్పత్తి ప్రణాళికను వెల్లడించారు. క్రితం క్యూ3లో 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసి సంస్థ కొత్త రికార్డును నెలకొల్పిందన్నారు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే డెలివరీలు 37 శాతం పెరిగాయి. కంపెనీ ఆదాయం 29 శాతం పెరిగి రూ.663.60 కోట్లకు చేరింది. కంపెనీ నికర లాభం రూ.46.68 కోట్లుగా నమోదయ్యింది.

# ట్రేడ్ డీల్స్‌తో లాభమెంత.. కేంద్రం దూకుడుతో దేశానికి ఒనగూరుతున్నదేంటి?

## ఆర్థిక ఫలాలివ్వలేకపోతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు



న్యూఢిల్లీ,: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏలు)తో ఆయా దేశాల మధ్య సుంకాలు భారీగా తగ్గిపోతాయి. అందుకే మెజారిటీ దేశాలతో ఎఫ్‌టీఏలకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇక ఈ ఎఫ్‌టీఏలను వ్యాపారాభివృద్ధికి చక్కని మార్గాలుగా, ధరల అదుపుతో వినియోగదారులకు మేలు చేకూర్చేవిగా, ఎగుమతిదారులకు కొత్త మార్కెట్లను పరిచయం చేసేవిగా తరచూ కేంద్ర ప్రభుత్వ పెద్దలు అభివర్ణిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. అయితే అసలైన ఆర్థిక ఫలాలు అందాలంటే కేవలం టారిఫ్‌లు తగ్గితే చాలదు.. ఉత్పత్తి, పెట్టుబడులు, పోటీయుత మార్కెట్ కోణాల్లోనూ ప్రయోజనాలుండాలి. అప్పుడే ఎఫ్‌టీఏలకు అర్థం.. పరమార్థమని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇదీ సంగతి: యూఏఈ, ఆస్ట్రేలియా, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ), బ్రిటన్, న్యూజీలాండ్, ఒమన్ దేశాలతో భారత్ ఎఫ్‌టీఏలను కుదుర్చుకున్నది. అలాగే అమెరికాతో డీల్‌కు విశ్వ ప్రయత్నాలనే చేస్తున్న మోదీ సర్కార్.. కెనడాతోనూ సంప్రదింపులను మళ్లీ మొదలు పెట్టింది. అంతేగాక యూరోపియన్ యూనియన్, గల్ఫ్ సహకార మండలి, యూరేషియన్ ఎకనామిక్ యూనియన్లతోనూ ప్రాంతీయ స్థాయిలో చర్చలు జరుపుతున్నది. ముఖ్యంగా ప్రస్తుత భౌగోళిక-రాజకీయ అనిశ్చిత స్థితి నడుమ ఈ ఎఫ్‌టీఏలు దేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తాయని కేంద్రం అంటున్నది.

నిపుణుల మాటేంటి?: ఎఫ్‌టీఏలతో భారత్ మిశ్రమ ఫలితాలనే ఎదుర్కొన్నదని ఎక్స్‌పర్ట్స్ గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సీఈపీ) పేరిట ఆసియా-పసిఫిక్ దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి భారత్ ఎప్పుడో తప్పుకొన్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దేశంలోకి వెల్లువలా వచ్చే దిగుమతులతో ఆయా రంగాలు.. ప్రధానంగా వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలు ప్రభావితమవుతాయన్న ఆందోళనలు అంతటా వ్యాపించడంతో భారత్ వెనక్కి తగ్గింది. నిజానికి ఈ ఒప్పందం కోసం తీవ్రంగా కృషి చేసిన దేశాల్లో భారత్ కూడా ఒకటి. అయితే ఆ ఒప్పందం వల్ల భారత్‌కు జరిగే నష్టాలు తర్వాతగానీ మోదీ సర్కార్‌కు అర్థం కాలేదు. ముందూ వెనుక ఆలోచించకుండా ఒంటెత్తు పోకడతో నిర్ణయాలు తీసుకుంటే అంతర్జాతీయ సమాజం ఎదుట పరువు పోగొట్టుకోవాల్సి వస్తుందన్న దానికి ఇదే నిదర్శనమని ట్రేడ్ విశ్లేషకులు చురకలంటిస్తున్నారు.

కొరవడిన పరిశీలన: అభివృద్ధి చెందిన దేశాలతో అభివృద్ధి చెందుతున్న దేశాలు వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నప్పుడు అనేక కోణాల్లో పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరం. స్థానికంగా తయారీ, ఉత్పాదకతలను దృష్టిలో పెట్టుకొని విధానాలను రూపొందించుకోవాలి. నిజానికి భారత్ వ్యవసాయ ఆధారిత దేశం. కాబట్టి రైతులకు మేలు జరిగేలా ఒప్పందాలు ఉంటేనే ఉపయోగకరం. కానీ భారత్ తొందరపాటు నిర్ణయాలతో ముందుకెళ్తున్నదన్న అప్రతిష్ఠ మూటగట్టుకుంటున్నదిప్పుడు. ఈక్రమంలోనే అమెరికాతో ట్రేడ్ డీల్‌కు గట్టిగా మేధోమధనం చేస్తుండగా.. ట్రంప్ సర్కార్ నుంచి సుంకాల పోటు పెరుగుతున్నది. దీంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం ఎంత ముఖ్యమో.. త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమన్న వాదనలు వినిపిస్తున్నాయి. మొత్తాని భారత్ ఎఫ్‌టీఏ వ్యూహం.. ప్రభావవంతంగా, ఆచరణాత్మకంగా, ప్రయోజనకరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థకు కలిగే లాభం కంటే జరిగే నష్టమే ఎక్కువని హెచ్చరిస్తున్నారు.

ఎఫ్‌టీఏ లబ్ధి అంతంతే..: దేశంలో అధిక వ్యయంతో ఉత్పత్తి అవుతున్నవి.. ఎఫ్‌టీఏల వల్ల విదేశాల నుంచి చౌకగా రావడంతో ఆయా రంగాలన్నీ రోడ్డున పడాల్సి వస్తున్నది. వస్తూత్పత్తిలో చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు సాంకేతికంగా భారత్ కంటే ఎంతో ముందున్నాయి. ఈక్రమంలోనే అక్కడి నుంచి వచ్చే సరుకులు.. ఇక్కడితయారీ రంగాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నిజానికి ఎఫ్‌టీఏల కింద విదేశాలకు భారత్ నుంచి ఎగుమతయ్యేవి తక్కువగానే ఉంటున్నా యని, అంతకు మించి ఆయా దేశాల నుంచి భారత్‌కు ఎక్కువ మొత్తం లో దిగుమతి అవుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఒప్పందం కారణంగా వాటిపై సుంకాలు లేకపోవడంతో మార్కెట్‌లో చౌకగాలభిస్తున్నాయని, దీనివల్లవినియోగదారులు వాటినే కొంటున్నారని వివరిస్తున్నారు. చివరకుభారతీయ ఇండస్ట్రీ కుంటుపడుతున్నదని, ఉద్యోగాలు పోతున్నాయని ఆవేదన వెలిబుచ్చుతుండటం గమనార్హం. కాగా, ఆయా దేశాలతో భారత్‌కు వాణిజ్యపరమైన వ్యత్యాసాలు పెద్ద ఎత్తునే కనిపిస్తుండటంతో చాలా ఎఫ్‌టీఏల సవరణకు మోదీ సర్కార్ డిమాండ్ చేస్తున్నది. అయితే ఇందుకు ఆయా దేశాలు అంత సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఎందుకంటే సదరు ఒప్పందాల్లో మార్పులు ఇప్పుడున్న ప్రయోజనాలను కోల్పోయేలా చేస్తాయి మరి.

# పడిపోయిన టమోటా ధరలు

## మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం



మదనపల్లె :మదనప్లలెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

# మాస్టర్ ప్లాను విస్తరణ..?

## ఔటర్ రింగురోడ్డు వరకూ రాజధాని రోడ్లు మధ్య ప్రాంతం మొత్తంలో ప్లానింగు



**అమరావతి,తెలంగాణ దిశ:** అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా రెండోదశ పూలింగు ప్రక్రియ ప్రారంభించిన సిఆర్‌డిఏ త్వరలో మాస్టర్‌ప్లానునూ విస్తరించనున్నట్లు తెలిసింది. పూలింగు ప్రక్రియ ముగిసిన అనంతరం ప్లానింగు విస్తరణకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించనున్నారు. 189 కిలోమీటర్ల పొడవైన అమరావతి ఔటర్ రింగురోడ్డుకు ఇప్పటికే గెజిట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనికితోడు ఇన్నర్ రింగురోడ్డు నిర్మాణమూ చేపట్టనున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లానును విస్తరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ఇటీవల మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న రోడ్లను రెండోదశ పూలింగు ప్రాంతానికి విస్తరించనున్నామని, వీటిని ఔటర్ రింగుకు అన్నివైపులా కలిపేలా ప్లానింగు ఉందనీ పేర్కొన్నారు. దీని ప్రకారం తూర్పున 16వ నెంబరు జాతీయ రహదారి హద్దుగా దక్షిణం, పడమర ప్రాంతంలో ఔటర్ రింగురోడ్డు, ఉత్తరాన కృష్ణానది ప్రాంతం మధ్యలో పూర్తిగా ప్లానింగు ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. దాదాపుగా సిఆర్‌డిఏ రీజియన్ ప్రాంతం మొత్తం సమగ్ర ప్లానింగు పరిధిలోకి వస్తుంది. ప్రస్తుతం సిఆర్‌డిఏ ప్రాంతం సుమారు 8352 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. అంటే సుమారుగా 20.88 లక్షల ఎకరాలకు విస్తరించి ఉంది. దీనిలో కనీసం మూడు లక్షల ఎకరాల పరిధిలోకి రాజధాని ప్లానింగు ఏరియా పెరుగుతుందనేది అంచనాగా వేస్తున్నారు. ప్రస్తుతం 16వ నెంబరు జాతీయ రహదారికి ఈ3, ఈ5 రోడ్లను కలపనున్నారు. ఈ3 రోడ్డును రెండోదశ ల్యాండ్ పూలింగు ఏరియాకూ తీసుకెళతారు. ప్రస్తుతం రెండోదశ పూలింగు ఏరియాలో రోడ్ నెట్‌వర్కు ఏర్పాటు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పనిలో పనిగా మొత్తం ఔటర్‌రింగురోడ్డుకూ అనుసంధానం చేయనున్నారు.

2017లోనే కార్యాచరణ: రింగురోడ్ల మధ్యలో ప్లానింగు ఏర్పాటు చేయాలనే అంశంపై 2017 మార్చిలో జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశంలోనే నిర్ణయించారు. ఇన్నర్ రింగురోడ్డు, ఔటర్ రింగురోడ్డుకు మధ్యలో అభివృద్ధికి అవసరమైన ప్లానింగు చేయాలని అప్పట్లో సిఎం అధికారులకు సూచించారు. దీనికి వీలుగా రాజధాని చుట్టుపక్కల ఏడు ప్రాంతాలను పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాలుగా గుర్తించారు. రింగురోడ్లను కూడా వాటిని దృష్టిలో పెట్టుకునే ప్లాను చేశారు. గుడివాడ, గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, కంచికచర్ల, కంకిపాడు, ఉయ్యూరు పరిసరాల్లో ప్రత్యేక అభివృద్ధి కేంద్రాలనూ ఏర్పాటు చేయాలనేది అప్పటి ప్రతిపాదన. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కేంద్రంగా గుడివాడ, ఆహ్లాద, పర్యాటక ప్రాంతంగా తెనాలి, లాజిస్టిక్ కేంద్రంగా గన్నవరం ప్రాంతాలను అప్పట్లో ప్రతిపాదించారు. ప్రస్తుతం మాస్టర్‌ప్లాను రూపొందించాలనే మంత్రి ప్రకటన నేపథ్యంలో ఈ వ్యవహారం మరలా చర్చనీయాంశం అయింది.

## భారీగా పెరిగిన మిర్చి ధరలు

**గుంటూరు,తెలంగాణ దిశ :** గుంటూరు మిర్చి యార్డులో ధరలు భారీగా పెరిగాయి. యార్డుకు కొత్త సరుకు రావడం, ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గి దిగుబడులు కూడా తగ్గుతాయన్న సమాచారంతో వ్యాపారులు కొత్త సరుకు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. కర్నూలు, కడప, అనంతపురం నుంచి మిర్చి బస్తాలు వస్తున్నాయి. గత నెలలో క్వింటాళ్‌కు రూ.3 వేలు పెరగా ఈనెల మొదటి వారం నుంచి ధరలు మరింత పెరిగాయి. గత రెండు నెలల క్రితం ఉన్న ధరల కంటే కనీసం క్వింటాళ్‌కు రూ.5 వేల పెరిగాయి. యార్డుకు 44,140 బస్తాలు సరుకు రాగా పాత నిల్వలతో కలిపి 50,136 బస్తాలు అమ్ముడుపోయాయి. ఇంకా 7,187 బస్తాలు నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరైటీల్లో గరిష్ట ధర క్వింటాళ్ రూ.20 వేలు, కనిష్ట ధర రూ.13 వేలు లభిస్తుంది. తేజ, బాడిగ వెరయిటీ కూడా ఇదే ధరలు వస్తున్నాయి. ఆర్మూర్ రకం కనిష్ట ధర రూ.12 వేలు, గరిష్టంగా రూ.14 వేలు ధర వచ్చింది. గతేడాది సరుకు కోల్డ్ పస్టోరేజిల్లో నిల్వ ఉంది. ఈ సరుకు కూడా ధరలు పెరిగాయి.

# బ్లింకిట్ 10 నిమిషాల డెలివరీ ఎత్తివే!

## అదే బాటలో స్విగ్గీ, జెప్టో గిగ్‌వర్కర్ల సమ్మెతో దిగివస్తున్న సంస్థలు




న్యూఢిల్లీ : గిగ్‌వర్కర్ల సమ్మెతో ఇకామర్స్, క్విక్ కామర్స్ సంస్థలు ఒక్కో అడుగు దిగివస్తున్నాయి. ఇటీవల కొన్ని ప్రోత్సాహాలకు ముందుకు రాగా .. తాజాగా అత్యంత కీలకమైన 10 నిమిషాల్లో క్విక్ డెలివరీ విధానానికి గుడ్‌బై చెబుతున్నాయి. క్విక్ డెలివరీపై గిగ్‌వర్కర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు పలుమార్లు ఆందోళన చేయడంతో జమాటోకు చెందిన బ్లింకిట్ 10 నిమిషాల్లో డెలివరీ నిబంధనను ఎత్తివేసిందని తెలుస్తోంది. 'పది నిమిషాలలో పది వేలకు పైగా ఉత్పత్తుల డెలివరీ' అనే ట్యాగ్‌లైన్‌ను సవరించి 'మీ ఇంటికే 30 వేలకు పైగా ఉత్పత్తుల సరఫరా'గా బ్లింకిట్ మార్చేసింది. అంటే ఆర్డర్ చేసిన ఉత్పత్తుల సరఫరాకు ఇక నిర్దిష్ట కాలపరిమితి ఉండదన్న మాట. క్విక్ కామర్స్ సంస్థలకు, కార్మిక మంత్రిత్వ శాఖకు మధ్య జరిగిన చర్చల ఫలితంగా బ్లింకిట్ ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్పత్తుల డెలివరీకి కాలపరిమితి విధించడంతో గిగ్ వర్కర్లపై ఒత్తిడి పెరుగుతోందని మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. డెలివరీ భాగస్వాములకు సురక్షితమైన పని పరిస్థితులు, మెరుగైన భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరింది. స్విగ్గీ, జెప్టో వంటి ఇతర క్విక్ కామర్స్ సంస్థలు కూడా బ్లింకిట్ బాట పట్టే అవకాశం ఉన్నదని పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. ఈ రెండు సంస్థలు కూడా ఉత్పత్తుల డెలివరీకి కాలపరిమితిని నిర్ణయించాయి. గత సంవత్సరం డిసెంబర్ 25, 31న గిగ్ వర్కర్లు డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె జరిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా వారు పది నిమిషాల డెలివరీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. రైడర్ల ఆరోగ్యం, రోడ్డు భద్రత, ఆదాయం వంటి అంశాలకు సంబంధించి వ్యక్తమవుతున్న ఆందోళనలను ఈ సమ్మె ముందుకు తెచ్చింది. సమ్మెకు కార్మిక సంఘాలు కూడా మద్దతు తెలిపాయి.

# వారసుడు ట్యాగ్ ? ఇప్పుడు లీడర్ ముద్ర

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇస్తూ ముందుకు సాగుతున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు పొందారు. ప్రముఖ జాతీయ వారపత్రిక 'ది వీక్' మ్యాగజైన్ కవర్ పేజీపై ఆయన నిలవడం ఇప్పుడు రాజకీయ, ఆర్థిక వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న లోకేష్‌ను 'చీఫ్ జాబ్ క్రియేటర్' గా ఆ మ్యాగజైన్ అభివర్ణించడం విశేషం.నారా లోకేష్ విద్యా నేపథ్యం, అంతర్జాతీయ అనుభవం ఆయన పనితీరులో స్పష్టంగా కనిపిస్తోందని 'ది వీక్' పేర్కొంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, కార్నెగీ మెలన్ యూనివ ర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో విద్యాభ్యాసం చేసిన లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలను వేగంగా అమలు చేసే నాయకుడిగా ఎదిగారని మ్యాగజైన్ విశ్లేషించింది. పరిశ్రమలతో నేరుగా మాట్లాడటం, విధానాల్లో మార్పులు తీసుకురా వటం, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా రాష్ట్రాన్ని ఇన్వెస్టర్లకు ఆకర్షణీయంగా మార్చుతున్నారని తెలిపింది.ఇది తొలిసారి కాదు. గతంలో ప్రముఖ ఆర్థిక పత్రిక 'బిజినెస్ స్టాండర్డ్'కూడా నారా లోకేష్‌ను 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'గా పేర్కొంది. ముఖ్యంగా ఏపీ ప్రభుత్వం ? రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య కుదిరిన ఒప్పందం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం 30 రోజుల్లోనే రూ.65 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం వెనుక లోకేష్ కీలక పాత్ర ఉందని ఆ పత్రిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ కూడా నిర్వహించింది.ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి పెట్టారని జాతీయ మీడియా చెబుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల ఆమోదం, ఐటీ రంగాన్ని బలోపేతం చేయడం వంటి చర్యలు వేగంగా సాగుతున్నాయని విశ్లేషిస్తోంది. ముఖ్యంగా పెట్టుబడిదారులకు క్లియర్ పాలసీలు, వేగవంతమైన అనుమతులు ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి పథంలోకి వస్తోందని వ్యాఖ్యానిస్తోంది. మొత్తానికి, నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా తిరిగి నిలదొక్కుకునే దిశగా ముందుకెళ్తోందని జాతీయ మీడియా స్పష్టంగా చెబుతోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలే కేంద్రబిందువుగా రాష్ట్ర భవిష్యత్తు రూపుదిద్దుకుంటోందన్న అభిప్రాయం మరింత బలపడుతోంది.నారా లోకేష్ ను నాలుగైదేళ్ల కిందట వారసుడిగా మాత్రమే చూసేవాళ్లు. కానీ తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సమర్థవంతమైన నాయకుడిగా ఎదుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే, వ్యవస్థలో ఆయన తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు సంచలనం సృష్టిస్తున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, ఇటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ఆయన చూపిస్తున్న చొరవతో సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. లోకేష్ పనితీరు కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందుతోంది. ముఖ్యంగా 'యోగాంధ్ర' వంటి వినూత్న కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టిని ఆకర్షించడమే కాకుండా, ఆయన అభిమానాన్ని కూడా చూరగొన్నారు. యువ నాయకత్వంలో లోకేష్ చూపిస్తున్న పరిణతి, అంకితభావంపై ప్రధానికి ఎంతో నమ్మకం ఏర్పడటం విశేషం. ఇది ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఒక బలమైన పునాదిగా మారుతోంది.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో లోకేష్ ఒక ఇండస్ట్రియల్ హీరో గా అవతరించారు. అంతర్జాతీయ కంపెనీలను ఏపీ వైపు మళ్లించడంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు భారతీయ పారిశ్రామిక రంగాన్ని అబ్బురపరుస్తున్నాయి. తాజాగా ప్రముఖ ది వీక్ మ్యాగజైన్ కవర్ పేజీపై ఆయనను ప్రదర్శించడం, ఆయన పెరుగుతున్న ప్రాభవానికి నిదర్శనం. పెట్టుబడుల విషయంలో ఆయన చూపిస్తున్న వేగం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఏపీ పారిశ్రామిక హబ్‌గా మారడం ఖాయమనిపిస్తోంది.లోకేష్ ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాలేదు. బీహార్ వంటి ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడ ఆయనకు లభించిన ఆదరణ అసాధారణం. బ్రహ్మరథం పట్టడం చూస్తుంటే, ఆయన జాతీయ స్థాయిలో ఎదగగల సత్తా ఉన్న నాయకుడని స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన, ఆధునిక సాంకేతికతపై పట్టు ఉన్న లోకేష్, నిశ్చయంగా దేశ రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగే భవిష్యత్ నాయకుడు అని ఎక్కువ మంది అంచనా వేస్తున్నారు.

# మొక్కజొన్న సాగు భళా..

## మద్దతు ధర దక్కదేమోనని రైతు ఆందోళన..!



కుభీర్: అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టినట్లుగా ఉంది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. ఆరుగాలం రెక్కలను ముక్కలు చేసుకుని కష్టించి పండించిన పంటకు మద్దతు ధర లభించక, పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్ట పోతున్న రైతన్నలకు భరోసా లేకుండా పోయింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి కారణంగా ప్రధాన పంటలైన సోయా, పత్తి దెబ్బతిని సగానికి సగం దిగుబడులు తగ్గిపోయాయి. వచ్చిన పంట ఉత్పత్తులను ప్రభుత్వం కొర్రీలు పెట్టి 25 సోయాబీన్ కూడా కొనుగోలు చేయలేదు. దాంతో రైతులు దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకు పంటను అమ్ముకున్నారు. పీకల్లోతూ కష్టాల్లో మునిగిపోయారు. ఫలితంగా యాసంగిలోనైనా పత్తి, సోయాకు బదులుగా మొక్కజొన్న సాగుచేసి కొంతలో కొంతైనా నష్టాన్ని పూడ్చుకొందామని మండలంలోని రైతులు భావించారు. అనుకున్నట్లుగానే గత ఏడాది యాసంగి కంటే ఈ ఏడు యాసంగిలో మొక్కజొన్నను దాదాపు రెట్టింపు సాగుచేశారు. నిరుడు 9 వేల పైచిలుకు ఎకరాల్లో మొక్కజొన్న సాగవగా.. ఈ ఏడు 13 వేల ఎకరాల్లోసాగు జరిగింది. జనవరి చివరి వారం నుండి మొక్కజొన్న కోతకు రానుంది.

ఈ తరుణంలో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మొక్కజొన్నకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడంతో గిట్టుబాటు అవుతుందా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం పంటలు సాగుచేసిన రైతాంగాన్ని ఆగం పట్టిస్తోంది. సోయా పంటను కొంటామని చెప్పి రంగు మారిందని, తేమ ఉందని, జల్లెడ పేరిట సవాలక్ష ఆంక్షలు విధించి కేవలం 40, 50 శాతం మాత్రమే కొనుగోలు చేసి రైతులను నష్టాల్లోకి నెట్టారు.

మొక్కకొన్న చేతికొచ్చిన తర్వాత అదే పరిస్థితి పునరావృతం అవుతుందేమోనన్న అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. మొక్కజొన్నకు కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పీ రూ. 2400 ప్రకటించిన ప్పటికీ.. పంట చేతికొచ్చేలోపు కొనుగోలు కేంద్రాలను తెరిచి సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది మార్చిలో ప్రైవేటులో క్వింటా మక్కలకు రూ.18,00 నుంచి 2,100 చెల్లించారు.

ఈ సారి మద్దతు ధర కంటే ఎక్కువగా క్వింటా మక్కలకు కనీసం రూ.2600 లభిస్తే కొంతలో కొంతైనా నష్టాలను పూడ్చుకోవచ్చంటున్నారు రైతులు. ప్రభుత్వం నెలరోజుల ముందే మండలంలో కనీసం 4 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని మండల రైతాంగం కోరుకుంటోంది.

**ప్రభుత్వమే కొనాలి : బోయిడి సురేశ్, కుభీర్ రైతు**

పెట్టుబడి సాయానికి ఎగనామం పెట్టిన రేవంత్ సర్కారు కనీసం రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. సోయాలకు కొర్రీలు పెట్టి సగం మంది రైతుల సోయా పంటను కూడా కొనలేదు. మళ్ళీ ఇప్పుడు మక్కలకు అలా చేయకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలి. రైతంగాన్ని ఆదుకోవాలి.

# సరస్వతి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ ,తెలంగాణ దిశ :** మే 21నుండి జూన్ 1వ తేదీ వరకు మహ దేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్యపుష్క రాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్కిటెక్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్స రం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని,అంత్య పుష్కరాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత పుష్కరాలలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 30.16 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇందులో రూ. 16 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని, ఫిబ్రవరి మొదటి వారంలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా శాశ్వత పనులు చేపట్టాలని, పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కాళేశ్వరానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయు తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ సరస్వతి అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున ప్ పటిష్టమైన బందోబస్తు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత వంటి అంశాలపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రహదారి మార్గాలను పరిశీలిస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల పార్కింగ్ సమస్యలు నివారించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ స్థలాలను గుర్తించామని, ప్రైవేట్ వాహనాల నియంత్రణకు డ్రాప్ గేట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరి మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలను ఆది పుష్కరాల మాదిరిగానే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అంత్యపుష్కరాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న దేవాదాయ శాఖ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా త్వరలోనే "కాళేశ్వర ఖండం" అనే పుస్తకాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# 'మిట్టల్'కు మిఠాయి..!

అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అనే సామెత వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వంచనాత్మకవైఖరికి సరిగ్గా నప్పుతుంది. ప్రభుత్వరంగంలోనే విశాఖ ఉక్కును కొనసాగించి సొంత గనులు కేటాయించి ఫ్యాక్టరీ అభివృద్ధికి కేంద్రం పూచీ పడాలని కార్మికులు, ఉద్యోగులు ఐదేళ్లుగా అలుపె రుగని పోరాటం చేస్తున్నా కనీస మాత్రం పట్టించుకోని కూటమి సర్కార్, ఆ పక్కనే ఇంకా ఉత్పత్తయినా ప్రారంభించని, కేవలం ప్రతిపాదనల దశలోనే ఉన్న ప్రైవేటు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీకి మాత్రం తన మొత్తం అధికారాన్ని ఉదారంగా ధారపోస్తోంది. మొన్నటికిమొన్న మిట్టల్ స్టీల్‌కు అనకాపల్లి జిల్లా డి.ఎల్.పురంలో 2.9 కిలోమీటర్ల పొడవున రివర్ ఫ్రంట్‌ను, అంతే పొడవున సొంత పోర్టును కేటాయిస్తూ మంత్రి మండలి ఆగమేఘాల మీద నిర్ణయం తీసుకుంది. సాంకేతికంగా ఇబ్బందులు కాకుండా ఆర్సెలర్ ఎఎంఎస్ఎస్ పోర్ట్స్ రాజయ్యపేట ప్రైవేట్ లిమిటెడ్ పేరిట స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి)ను నెలకొల్పి, సొంత పోర్టును, రివర్‌ఫ్రంట్‌ను కేటాయించింది. ఈ చర్యతో ఆంధ్రప్రదేశ్‌కు మణిహారంగా అభివర్ణించే, 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు'గా చెప్పుకునే నవరత్న హోదా కలిగిన వైజాగ్ స్టీల్ కూటమి ప్రభుత్వానికి కానిది, ప్రైవేటు మిట్టల్ స్టీల్ అయినదైందని అర్ధమవుతుంది. వైజాగ్ స్టీల్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వం, ఫ్యాక్టరీ యాజమాన్యాలే కారణం. దేశంలో ప్రభుత్వరంగంలోని అన్ని ఉక్కు పరిశ్రమలకు సొంత గనులు (కేప్టివ్) ఉన్నాయి. అదానీ, టాటా వంటి ప్రైవేటు స్టీల్ ఫ్యాక్టరీలకు కూడా కేప్టివ్ మైన్స్‌ను కేంద్ర సర్కార్ కేటాయిస్తోంది. విశాఖ ఉక్కుకు మాత్రం సొంత గనులు కేటాయించమంటే తిరస్కరణే ఎదురవుతోంది. కాగా సొంత మైన్స్ కేటాయించాలన్న వైజాగ్ స్టీల్ కార్మికుల ఆందోళనను పెడచెవినపెట్టి, మిట్టల్ స్టీల్‌కు సొంత గనులు కేటాయించాలని చంద్రబాబు, ఆయన ప్రభుత్వ ప్రతినిధులు మోడీ ప్రభుత్వం వద్దకు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఇప్పుడు ఏకంగా సొంత పోర్టుకు, రివర్‌ఫ్రంట్‌కు గ్రీన్ సిగల్ ఇచ్చేశారు. సముద్ర తీరం దేశంలో ఏ ఇతర భారీ ఉక్కు ఫ్యాక్టరీలకు లేని ప్రత్యేకత వైజాగ్ స్టీల్ సొంతం. ఆ ప్రత్యేకతను ప్రైవేటు రంగంలో నెలకొల్పబడే మిట్టల్ కంపెనీ కొల్లగొట్టేందుకు కూటమి సర్కార్ మార్గం వేయడం అన్యాయమైనది. ఇప్పటికే వైజాగ్ స్టీల్‌కు కొంత వరకు అనుకూలంగా ఉన్న గంగవరం పోర్టును అదానీకి అప్పగించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ పేరిట వైజాగ్ స్టీల్‌కు చెందిన 2,500 ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ముమ్మర యత్నాలు జరుగుతున్నాయి. ఈ చర్యలు వైజాగ్ స్టీల్‌ను మరింత నిర్వీర్యపరుస్తాయి. విశాఖ ఉక్కును 'వ్యూహాత్మకంగా' విక్రయించాలని 2021 జనవరి లో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించింది మొదలు ఐదేళ్లుగా కార్మికులు, ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఈ కాలంలో వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం చేయని కుట్ర లేదు, తొక్కని అడ్డదారి లేదు. బిజెపి సర్కార్ కుతంత్రాలను గత వైసిపి ప్రభుత్వం గట్టిగా అడ్డుకోలేదు. తామొస్తే విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే ఉంచుతామని ఎన్నికల్లో టిడిపి-జనసేన హామీ ఇచ్చాయి. బిజెపితో కలిసి అధికార పీఠం ఎక్కాక పలాయన వాదం పఠించడం నమ్మక ద్రోహమే. మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లోపల, వెలుపల ప్రైవేటీకరణ తథ్యమంటోంది. కార్మికుల తొలగింపు, విఆర్ఎస్, ఉత్పత్తిలో కోత, ఉత్పత్తి ఆధారిత జీతాలు ఇత్యాది చర్యలకు పాల్పడుతోంది. కార్మికుల వేతనాల్లో కోతలపై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు కార్మికులను, వారి శ్రమను కించపరుస్తాయి. మోడీ ప్రభుత్వ ప్రైవేటీకరణ కుట్రలను బలపర్చేవిగా ఉన్నాయి. 32 మంది ఆత్మబలిదానం, ఎందరో త్యాగధనుల పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిరక్షణకు పార్టీలకతీంగా కదిలి బిజెపి ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించాలి. ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ కానివ్వబోమన్న ఎన్నికల హామీకి టిడిపి-జనసేన కట్టుబడి మోడీ ప్రభుత్వం మెడలు వంచాలి. అప్పుడే ఆ పార్టీలను ప్రజలను విశ్వసిస్తారు.




# "దోపిడీ దొంగల ముఠా" దశకు సామ్రాజ్యవాదం!

సోవియట్ యూనియన్ పతనమైనప్పుడు బూర్జువా ఉదారవాద రచయితలు ప్రజాస్వామ్యం విశ్వవ్యాప్తంగా విజయం సాధించిందని, సుస్థిరతతో కూడిన ఒక కొత్త యుగం మొదలైందని ప్రకటించారు. సోషలిస్టు వ్యవస్థ అనేది అవాంఛనీయం, అభివృద్ధి నిరోధకం అని వారు పరిగణించారు. అప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థ వలస దేశాలకు స్వాతంత్ర్యం కల్పించిందని, సార్వత్రిక ఓటుహక్కు కల్పించిందని, సంక్షేమ చర్యలను చేపట్టిందని, ఇక ఇప్పుడు సోషలిస్టు వ్యవస్థ నుండి ఏ విధంగానూ సవాలు లేనందున పెట్టుబడిదారీ వ్యవస్థ మానవాళికి శాంతి, ఆర్థిక భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛ అందించగలుగుతుందని వారంతా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక వామపక్ష రచయితలు చాలామంది ఇందుకు భిన్నంగా స్పందించారు. సోషలిస్టు వ్యవస్థ నుండి ఎదురైన సవాలు కారణంగా పెట్టుబడిదారీ వ్యవస్థ ఉనికి కొనసాగడమే ప్రశ్నార్థకమైన కాలంలో అది తన ఉనికిని కాపాడుకోవడం కోసం వలసలకు స్వాతంత్ర్యం ఇవ్వడం, సంక్షేమ చర్యలు చేపట్టడం వంటి రాయితీలను ఇవ్వక తప్పలేదని వారు భావించారు. ఇప్పుడు సోషలిస్టు వ్యవస్థ నుండి అటువంటి సవాలు లేని పరిస్థితి వచ్చినప్పుడు పెట్టుబడిదారీ వ్యవస్థ తన అసలు స్వభావాన్ని ప్రదర్శించడానికి ఎటువంటి ఆటంకాలూ ఉండవని, అందుచేత అది తన కొల్లగొట్టే స్వభావంతో ముందుకొచ్చి గతంలో ఇచ్చిన రాయితీలన్నింటినీ వెనక్కి తీసుకుంటుందని వారు అంచనా వేశారు. వారి అంచనాలు సరైనవని ఇప్పుడు పూర్తిగా రుజువైంది. సామ్రాజ్యవాదం చాలా బరి తెగించి ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరును బట్టి మనం అది "దోపిడీ దొంగల ముఠా దశ" కు చేరిందని చెప్పవచ్చు.

నికొలస్ మదురో వెనిజులా దేశ అధ్యక్షుడిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యాడు. ఒక సైనిక చర్య ద్వారా అతడిని, అతడి భార్యను వారి గృహం నుండి అమెరికాకు ఎత్తుకుపోయారు. వారికి సంకెళ్లు వేసి నిర్బంధించారు. ఎటువంటి ఆధారాలూ లేని కల్పిత ఆరోపణలను వారిపై మోపారు. వారికి లొంగి వ్యవహరించే ఒక కీలుబొమ్మ ప్రభుత్వం అక్కడ ఏర్పడేవరకూ వెనిజులాను అమెరికా ఆధీనంలో ఉండే ఒక వలసదేశం మాదిరిగా చేసి పెత్తనం చేయబూనుకున్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లో ఇలా ఎవరికీ నమ్మశక్యం కాని రీతిలో, ఇంత పొగరుమోతుతనంతో అమెరికా వ్యవహరించడం సామ్రాజ్యవాదపు "దోపిడీ దొంగల ముఠా దశ "ప్రత్యేక లక్షణాన్ని తెలియజేస్తోంది.

ఈ దోపిడీ దొంగల ముఠా ఇలా అడ్డగోలుగా వ్యవహరించడం ఇదే మొదటిసారి కాదు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ ను బలవంతంగా పదవి నుండి తొలగించి తప్పుడు ఆరోపణలు మోపి అతడిని ఉరి తీశారు. లిబియా నేత గడాఫీని క్రూరంగా చంపివేశారు. సిరియాను ఆక్రమించారు. పాలస్తీనా జాతినే మొత్తంగా నిర్మూలించడానికి పూనుకున్నారు. వెలుపలి నుండి వచ్చి తమ దేశాన్ని ఆక్రమించుకోవడానికి, తమను తమ నివాసాల నుండి వెళ్లగొట్టడానికి పాలస్తీనియన్లు అంగీకరించకపోవడమే వారు చేసిన నేరం ! గాజా ప్రాంతాన్ని తాను నియమించిన 'వైస్రాయి' పాలిస్తాడని, ఆ ప్రాంతాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వినియోగిస్తారని ట్రంప్ ప్రకటించాడు.

ఐతే, బూర్జువా ఉదారవాదులు ఈ చర్యలన్నీ 'అదుపు తప్పిన ఆంబోతు' వంటి స్వభావం ఉన్న డొనాల్డ్ ట్రంప్ కారణంగానే జరుగుతున్నాయని అంటున్నారు. తద్వారా వారు సామ్రాజ్యవాదపు దుర్మార్గాలకు వ్యక్తిగతంగా ట్రంప్‌ను బాధ్యుడిగా చిత్రిస్తున్నారు. కాని పైన పేర్కొన్న ఉదంతాలలో అత్యధికం ట్రంప్ అధికారంలోకి రాకముందే జరిగినవి. తక్కిన అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ మాదిరిగా కాకుండా తమ దుశ్చర్యలను సౌమ్యమైన పదజాలం ముసుగులో సమర్ధించుకోడానికి ప్రయత్నించారు. ట్రంప్ అందుకు భిన్నంగా సూటిగా సామ్రాజ్యవాదపు దోపిడీ నైజాన్ని తన మాటల్లో వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాదు. పైన ప్రస్తావించిన ఉదంతాల్లో అన్ని సందర్భాలలోనూ, గాజాలోని మానవ హననంతో సహా, తక్కిన సామ్రాజ్యవాద దేశాలు అమెరికాను పూర్తిగా సమర్ధించాయి. కానీ మరోపక్క వారంతా తమ 'ఉదార స్వభావాన్ని' గురించి ప్రచారం చేసుకుంటూనేవుంటారు ! ఇప్పుడు నికొలస్ మదురోను ఎత్తుకుపోవడాన్ని మూడవ ప్రపంచ దేశాల్లో అత్యధిక దేశాలు ఖండించాయి. ట్రంప్ దయ కోసం పాకులాడుతున్న కొన్ని ప్రభుత్వాలు (అందులో మోడీ ప్రభుత్వం కూడా ఒకటి) మాత్రం ఖండించలేదు. కాని అమెరికాను బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి సామ్రాజ్యవాద దేశాలు బాహాటంగా గాని, లోపాయికారీగా కాని సమర్ధించాయి.

నికొలస్ మదురో ఒక నియంత అని, అతడిని తొలగించడం గురించి అంతగా బాధ పడిపోనవసరం లేదని ట్రంప్ యూరోపియన్ మిత్ర రాజ్యాలనుండి వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వాదన పూర్తిగా అర్ధరహితమన్నది అందరికీ తెలుస్తూనేవుంది. ప్రస్తుత అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం ఏదైనా దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పడానికి మరో దేశం సైనిక జోక్యం చేసుకోవడం అనేది నిషేధం. తమ దేశంలో ఎటువంటి పాలన ఉండాలి అన్నది పూర్తిగా ఆ దేశపు ప్రజానీకం నిర్ణయంగా ఉండాలి. అందుచేత మదురో నియంతా కాదా అన్నది ఇక్కడ పూర్తిగా అప్రస్తుతం.

అంతేకాదు, మదురోను నిర్బంధించిన తర్వాత.. అతడికి ప్రధాన రాజకీయ ప్రత్యర్ధి అయిన మరియా కొరినా మచాడో దేశాధికారం చేపట్టడానికి వెనిజులా ప్రజల్లో మెజారిటీ మద్దతు లేదని ట్రంప్ బహిరంగంగానే ఒప్పుకున్నాడు. రెండు ప్రధాన రాజకీయ కూటములున్న దేశంలో ఒక కూటమికి తగినంత ప్రజా మద్దతు లేనప్పుడు రెండవ కూటమికి ఎక్కువ మద్దతు ఉందని అనుకోవాలి. అటువంటి పరిస్థితిలో× మచాడోకు తగినంత మద్దతు లేదని ఒప్పుకున్నాక దానర్థం మదురోకు మెజారిటీ మద్దతు ఉందనే కదా?

అందుచేత మదురో ప్రజామద్దతు కోల్పోయాడన్న సామ్రాజ్యవాదుల వాదనలు బొత్తిగా అర్థం లేనివి. ఒకవేళ మదురోకు, మచాడోకు ఇద్దరికీ మెజారిటీ మద్దతు లేదని అనుకుంటే, అప్పుడు ఇంకెవరికి మద్దతు ఉందో ట్రంప్ చెప్పాలి మరి. మదురోను తొలగించడం వెనుక అసలు కారణం ఏమిటో ట్రంప్ స్వయంగా జనవరి 3న పత్రికాగోష్టిలో తనదైన శైలిలో వెల్లడించాడు. "అక్కడి భూమినుండి బ్రహ్మాండమైన స్థాయిలో సంపదను మేం వెలికి తీయబోతున్నాం". దానిద్వారా సంపాదించే ధనం వెనిజులా ప్రజలకు మాత్రమే కాక అమెరికన్ చమురు కంపెనీలకు చెందనుందని, అంతేగాక, ఇంతవరకూ 'అమెరికాకు కలిగించిన నష్టానికి పరిహారంగా' అమెరికా ప్రభుత్వానికీ చెందనుందని ట్రంప్ ప్రకటించాడు. వెనిజులా తన దేశంలోని చమురుబావులను జాతీయం చేయడమే అది అమెరికాకు కలిగించిన నష్టం.

ప్రపంచంలోని ఏ ఇతర దేశంలో కన్నా వెనిజులాలో ఎక్కువ చమురు నిల్వలున్నాయి. ప్రపంచ నిల్వల్లో 17 శాతం ఒక్క వెనిజులాలోనే ఉన్నాయి. ఇప్పుడు వాటిని వెలికితీసి కొల్లగొట్టడమే తన అసలు లక్ష్యం అని ట్రంప్ బాహాటంగానే ఒప్పుకున్నాడు. అందుకోసమే ఆ దేశాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించాడు. ఇది పచ్చి దోపిడీ దొంగల మూక నైజం కాదా ? ' మీ దగ్గర చమురు ఉంది. దాన్ని మేం కొల్లగొడతాం. ఒకవేళ మీ దేశాధ్యక్షుడు అడ్డుపడితే అతడిని ఎత్తుకుపోతాం. మీ దేశాన్ని ఒక వలసగా మార్చి మేమే పెత్తనం చెలాయిస్తాం. లేదా ఒక తొత్తు ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పాటు చేసి మా చెప్పుచేతల్లో ఉంచుకుంటాం' – ఇదే కదా ట్రంప్ బాహాటంగానే చెప్తున్నది ?

మనకు ఒక విషయం స్పష్టం కావాలి. ఇతర దేశాల వనరులను, భూమి, సహజవనరులతో సహా కొల్లగొట్టడం అనే పనిని సామ్రాజ్యవాదం ఎప్పుడూ చేస్తూనే వుంది. వాస్తవానికి అది సామ్రాజ్యవాదానికి ఉన్న ప్రధాన లక్షణం. వలస విధానం ముగిసిన తర్వాత కాలంలో ఈ కొల్లగొట్టే పనిని కొనసాగించడానికి వీలుగా సామ్రాజ్యవాదులు అనేక దేశాల్లోని ప్రభుత్వాలు తమకు అడ్డం పడినప్పుడు వాటికి కూలదోసి ఆ స్థానంలో తమకు లొంగివుండే ప్రభుత్వాలను నెలకొల్పుతూవచ్చారు. గ్వాటెమాలాలో ఆర్బెంజ్ ప్రభుత్వాన్ని సిఐఎ ప్రోద్బలంతో కుట్రపూరితంగా కూలదోశారు. ఇరాన్‌లో మొస్సాదె ప్రభుత్వాన్ని, కాంగోలో లుముంబా ప్రభుత్వాన్ని, చిలీలో అలెండీ ప్రభుత్వాన్ని కూలదోశారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఈ మధ్య కాలంలో తూర్పు యూరప్ దేశాల్లోను, పూర్వ సోవియట్ రిపబ్లిక్‌ల్లోను 'వర్ణ' విప్లవాల పేరుతో ఇదే జరిగింది. పశ్చిమాసియా మీద అమెరికా ఇదే తీరున వ్యవహరించింది. ఐతే గతంలో చేసిన దుర్మార్గాలకు, ఇప్పుడు వెనిజులా మీద సాగించిన దానికి తేడా ఉంది. గతంలో అన్ని సందర్భాల్లోనూ ఆ దేశాల్లోని ఏదో ఒక రాజకీయ గ్రూపుకు మద్దతుగా తాను వ్యవహరిస్తున్నట్టు అమెరికా చెప్పుకుని తన దుశ్చర్యను సమర్ధించుకునేది. కాని ఇప్పుడు వెనిజులా విషయంలో అంతర్గతంగా ఎటువంటి ఘర్షణా లేకపోయినప్పటికీ, ఏ ముసుగూ లేకుండానే నగంగా ఏకపక్షంగా సైనిక జోక్యం చేసుకుంది. కొన్ని దేశాల్లో ఎటువంటి ఖనిజ సంపదా పెద్దగా లేకపోయినా, అక్కడ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్న ప్రభుత్వాలు ఉన్నట్లైతే వాటిని కూడా ట్రంప్ ప్రభుత్వం తన లక్ష్యం చేసుకుంది. క్యూబా, మెక్సికో, కొలంబియా దేశాలు తన తర్వాత లక్ష్యం అని ట్రంప్ ప్రకటించి దుర్మార్గపూరితమైన 'మన్రో సిద్ధాంతాన్ని' పునరుద్ధరించడమే తన పని అని తెలిపాడు. ఐతే ట్రంప్ లక్ష్యం కేవలం లాటిన్ అమెరికా కో, కరేబియన్ దేశాలకో పరిమితమై లేదు. ప్రపంచంలోని ఏ దేశమూ ఇప్పుడు అమెరికన్ జోక్యానికి అతీతం కాదు !



అమెరికా గతంలో క్యూబా మీద క్షిపణులతో దాడికి సిద్ధపడినప్పుడు క్యూబాకు రక్షణగా సోవియట్ యూనియన్ నిలబడింది. అమెరికాతో అణుయుద్ధం జరిగే ప్రమాదం పొంచివున్నా వెనక్కి తగ్గలేదు. ఈజిప్టులో నాజర్ ప్రభుత్వం సూయజ్ కాలువను జాతీయం చేసినప్పుడు ఇంగ్లాండ్, ఫ్రెంచి సైన్యాలు ఈజిప్టును ఆక్రమించుకోవడానికి సిద్ధపడ్డాయి. అప్పుడు ఈజిప్టుకు అండగా సోవియట్ యూనియన్ నిలబడింది. ఈ రెండు సందర్భాల్లోనూ సామ్రాజ్యవాదులు వెనకడుగు వేయక తప్పలేదు. ఇప్పుడు సోవియట్ యూనియన్ లేకపోవడం అనేది అమెరికన్ సామ్రాజ్యవాదం నుండి ముప్పునెదుర్కొంటున్న అన్ని దేశాలకూ పెద్ద లోటుగా కనిపిస్తోంది. సామ్రాజ్యవాదపు ఈ 'దోపిడీదొంగల ముఠా దశ' అనేది ఎంతో కాలం కొనసాగదు. ప్రపంచ ప్రజలు, ముఖ్యంగా చాలాకాలంపాటు సామ్రాజ్యవాదుల పెత్తనం కింద నలిగిపోయి స్వాతంత్ర్యం సాధించుకున్న దేశాల ప్రజలు మళ్లీ మరోసారి ఆ సామ్రాజ్యవాదపు ఆధిపత్యం కింద బతకడానికి ఎంతమాత్రమూ అంగీకరించరు. వాస్తవానికి గతంలో అరబ్ దేశాల్లో అమెరికా జోక్యం చేసుకున్న సందర్భాల్లో కూడా ఆ దేశాల ప్రజలు అమెరికా పెత్తనాన్ని, జోక్యాన్ని తిరస్కరించారు. మదురోను తప్పించాక, ఆ స్థానంలోకి వచ్చిన ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగజ్ అమెరికా పెత్తనానికి లోబడి నడుచుకుంటుందని ట్రంప్ అనుకున్నాడు. కానీ ఆమె అమెరికా చర్యను ఖండించడమే గాక మదురోను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. దాంతో ట్రంప్.. మదురోకు పట్టిన గతికన్నా ఘోరమైన గతి ఆమెకు పట్టిస్తాం అని బెదిరిస్తున్నాడు. కానీ వెనిజులా దేశం యావత్తూ ఇప్పుడు మదురోకు అండగా నిలిచింది. సోవియట్ యూనియన్ ఉనికిలో లేదు గనుక తన ఆధిపత్యానికి ఇక ఎదురు లేదని అనుకుంటున్న అమెరికా కల కలగానే మిగిలిపోక తప్పదు.

# పట్టు వదలని పెద్ది



'పెద్ది' షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్నారు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఈ సినిమా షూటింగ్ దాదాపు చివరి దశకు చేరుకున్నది. ఇటీవలే ఢిల్లీ షెడ్యూల్‌ని పూర్తి చేశారు. ఈ నెల చివర్లో చిత్రబృందం యూరప్ వెళ్లనుంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. యూరప్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు రామ్‌చరణ్, జాన్వీలపై ఓ పాటను కూడా చిత్రీకరిస్తారట. మార్చి 27న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా క్లైమాక్స్ విషయంలో ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. కథ రీత్యా ఓ ప్రమాదంలో హీరో రెండు కాళ్లూ ఇందులో దెబ్బతింటాయట. అయినప్పటికీ రన్నింగ్‌లో హీరో ఛాంపియన్‌గా నిలుస్తాడట. ఈ ఎపిసోడ్ చాలా ఎమోషనల్‌గా ఉంటుందని తెలుస్తున్నది. ఇప్పటివరకూ రామ్‌చరణ్ హీరోగా వచ్చిన సినిమాలన్నింటిలో భిన్నంగా 'పెద్ది' ఉంటుందనేది ఇన్‌సైడ్ టాక్. శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందుశర్మ ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఏ.ఆర్.రెహ్మాన్, నిర్మాతలు: వెంకటసతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ సినిమాస్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# బాలీవుడ్‌లో హద్దులు దాటుతున్న పీఆర్ వ్యూహాలు

## తాప్సీ పన్ను సంచలన వ్యాఖ్యలు



బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతిపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొన్ని పీఆర్ టీమ్స్ తమ సినిమాలకు హైప్ క్రియేట్ చేయడానికి ఇతర నటులు, సినిమాలపై నెగటివ్ కథనాలు ప్లాంట్ చేస్తున్నాయి. ఇది ఒక రకమైన పోటీ కాదు, పూర్తిగా తప్పుదారి పట్టిన విధానం" అని వ్యాఖ్యానించారు. సినిమా కంటెంట్, నటన, కథ బలం గురించి మాట్లాడాల్సిన చోట, వ్యక్తిగత విమర్శలు లేదా ఇతరులపై నిందలు వేయడం ట్రెండ్‌గా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలాంటి పీఆర్ గేమ్స్‌లో తాను ఎప్పుడూ భాగం కాలేదని తాప్సీ స్పష్టం చేశారు. నేను అలాంటి వ్యూహాలకు దూరంగా ఉండటం పట్ల చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నాను. నా పని నా సినిమాల ద్వారా మాట్లాడాలని నమ్ముతాను. ఇతరులను కిందకు లాగి పైకి రావడం నాకు ఇష్టం లేదు అని ఆమె తెలిపారు. ఈ మాటలు ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన పోటీ అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని సినీ విశ్లేషకులు అంటున్నారు. తాప్సీ వ్యాఖ్యలు బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం స్టార్ ఇమేజ్, సోషల్ మీడియా ట్రెండ్స్, వైరల్ కథనాలే సినిమాల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్న సమయంలో, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు పీఆర్ వ్యవస్థపై పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. చాలా మంది నెటిజన్లు తాప్సీ అభిప్రాయాలకు మద్దతు తెలుపుతూ, "సినిమా హిట్ కావాలంటే కంటెంట్ ఉండాలి కానీ కాంట్రవర్సీలు కాదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను, ఈ వ్యాఖ్యలతో మరోసారి తన స్పష్టమైన ఆలోచనలను బయటపెట్టారు. పీఆర్ యుద్ధాలకంటే, నిజాయితీగా చేసిన సినిమా మాత్రమే ప్రేక్షకుల హృదయాలను గెలుస్తుందని ఆమె నమ్మకం ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు వస్తోంది.

# మృణాల్ బ్యూటీ సీక్రెట్ ఇదే..!



'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. అభినయంతో పాటు సహజ సౌందర్యంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. చాలామంది బయటకు వచ్చిన సందర్భాల్లో మేకప్ లుక్‌లో కనిపిస్తుంటారు. కానీ, వారికి భిన్నంగా మృణాల్ మాత్రం నేచురల్‌గానే కనిపిస్తుంది. ఈ బ్యూటీ చర్మం ఎప్పుడూ కాంతివంతంగానే మెరుస్తూ ఉంటుంది. అయితే, తన బ్యూటీ సీక్రెట్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో మృణాల్ తాను రాత్రి పడుకునే ముందు ముఖానికి ఓ ఆయిల్‌ను అప్లయ్ చేసుకుంటానని చెప్పింది. ఆ ఆయిల్ వాడటాన్ని తన తల్లి సలహాతోనే ప్రారంభించానని చెప్పింది. అదే విషయాన్ని తల్లిని అడిగి మరింత వివరించాలన కోరింది. ఇంతకీ ఆ నూనే ఖరీదైన దేమీ కాదు. అందరూ వినియోగించే బాదం నూనే అని చెప్పింది. తన తల్లి సూచించిన ఈ చిట్కా తన చర్మానికి విశేషమైన కాంతిని ఇస్తుందని మృణాల్ చెప్పుకొచ్చింది. బాదం నూనెలో విటమిన్-ఈ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి.

# అందుకే ఆ సినిమా ఒప్పుకున్నా..



జయాపజయాల సంగతి అటుంచితే.. మంచి నటిగా మాత్రం గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతికొద్ది సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నది ఈ భామ. ఈ మధ్యకాలంలో విడుదలైన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి సినిమాలు అనుకున్నంతగా ఆడకపోయినా.. జాన్వీకి మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టాయి. రీసెంట్‌గా కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఓ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది జాన్వీ. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో నటించేందుకు తానెందుకుఒప్పుకున్నానో తెలుపుతూ 'కేవలం రొమాంటిక్ పాత్రలే కాదు, ఏజానర్ సినిమాలైనాచేయగలనని నిరూపించుకోడానికే ఈ సినిమాకుసైన్ చేశాను. ఇది యాక్షన్,రివైంజ్, ఇంటెన్స్ డ్రామా. ఇందులో నాది స్ట్రాంగ్ క్యారెక్టర్. ఎనర్జీ, ఎమోషన్, మరింత బలంగా చూపించే అవకాశం ఈ పాత్రలో ఉన్నది' అని జాన్వీ తెలిపింది.

# సినిమా

# 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌పై దిల్ రాజు క్లారిటీ





'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యీదుగంటి (వేణు బలగం) రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు.తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు. కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి.

వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది'' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది.ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.

# స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?



ప్రభాస్‌హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమెఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# వారణాసి టైటిల్ సమస్య ఎదుర్కొంటోందా?




ప్రముఖదర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విష యం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగాఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర బృందం తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్పమార్పు చేయాలని నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. ఈసినిమా పలుభాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మా త్రం'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతరఅన్ని భాషల్లో మాత్రం'వార ణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసేఅవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదంఎదుర్కోగా.. మేకర్స్‌ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దుమణిగింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215